ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY 5

వరంగల్
ఉమ్మడి జిల్లా

గురువారం 25 ఏప్రిల్ 2024

నేటితో ఆఖరు..

- నామినేషన్ల దాఖలుకు ముగియనున్న గడువు
- రేపటి నుంచి పరిశీలన.. 29న ఉపసంహరణ ప్రక్రియ

9

బుధవారం ఉష్ణోగ్రత
గరిష్ఠం : 41.0°C
కనిష్ఠం : 24.0°C

మడికొండలో జరిగిన కాంగ్రెస్ జన జాతరకు హాజరైన జనం, అభివాదం చేస్తున్న రేవంత్‌రెడ్డి



వరంగల్‌కు వన్నె తెస్తా..

అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి

- అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ ఏర్పాటుకు కృషి
- చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తికి ప్లాంట్
- ఓరుగల్లును ఉత్తర తెలంగాణ హెల్త్ హబ్‌గా తీర్చిదిద్దుతాం..
- అంతర్జాతీయ ప్రమాణాలతో టెక్స్‌టైల్ పార్క్
- హైదరాబాద్ తరహాలో ఓఆర్ఆర్
- సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి కడియం శ్రీహరి అనుభవాన్ని వాడుకుంటా..
- భారీ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు
- కేయూకు త్వరలో కొత్త వీసీ నియామకం
- వరంగల్‌పై సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు
- మోదీ, కేసీఆర్‌లపై తీవ్రస్థాయిలో ధ్వజం
- జనజాతర సభకు భారీగా తరలొచ్చిన జనం

వరంగల్ మహా నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. వరంగల్ లోక్‌సభ నియోజకవర్గ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం మడికొండలో నిర్వహించిన జనజాతర బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ తరహాలో జిల్లాను అభివృద్ధి చేస్తామంటూ ఉమ్మడి వరంగల్ జిల్లాపై వరాల జల్లు కురిపించారు. ఎడ్యుకేషన్, హెల్త్ హబ్‌గా తీర్చిదిద్దుతామని, నగరంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. - ఆంధ్రజ్యోతి, హనుమకొండ

వివరాలు : 9లో..



మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి, పక్కన ఎంపీ అభ్యర్థి కడియం కావ్య



ఎస్.నందిత (ఎంపీసీ - 993)
సీహెచ్.తేజస్విని (బైపీసీ-992)
మేడిశెట్టి నాగహర్షిత (ఎంపీసీ ఫస్టియర్ - 468)

ఇంటర్ ఫలితాల్లో ఎస్ఆర్ విజయభేరి

వివరాలు : 6లో..

- అత్యున్నత ఫలితాలతో విద్యార్థుల ముందంజ

షైన్ జయకేతనం

- ఫస్ట్, సెకండియర్‌లో అత్యుత్తమ ఫలితాలు



సరయురెడ్డి (ఎంపీసీ-992)

శివాని విశ్వరూపం

- ఇంటర్ ఫలితాల్లో మెరిసిన విద్యార్థులు



సాయిజా-468 (ఎంపీసీ-ఫస్టియర్)

28న వరంగల్‌లో కేసీఆర్ రోడ్‌షో

- స్థలాలను పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు

హనుమకొండ కలెక్టరేట్, ఏప్రిల్ 24: లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 28వ తేదీన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు వరంగల్‌లో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలు బుధవారం హనుమకొండ అంబేద్కర్ కూడలి, పెట్రోల్‌పంపు కూడలి, హనుమకొండ చౌరస్తాలో స్థలాలను పరిశీలించారు. కేసీఆర్ వరంగల్ పర్యటనలో భాగంగా రోడ్‌షో నిర్వహించనున్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, చల్లా ధర్మారెడ్డి, నన్నపునేని నరేందర్, మాజీ చైర్మన్‌లు నాగుర్ల వెంకటేశ్వర్లు, బొల్లం సంపత్ కుమార్, మెట్టు శ్రీనివాస్, వాసుదేవరెడ్డి, మాజీ కార్పొరేటర్ చింతల యాదగిరి, తదితర బీఆర్ఎస్ జిల్లా నాయకులున్నారు.



హనుమకొండ పెట్రోల్ పంపు జంక్షన్ సమీపంలో స్థలాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఘోర రోడ్డు ప్రమాదం

- బస్సును ఢీకొట్టిన బైక్
- నలుగురు యువకుల మృతి
- ఒకే బైక్‌పై నలుగురి ప్రయాణం
- వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లందలో ఘటన

6

షైన్ విద్యార్థుల జయకేతనం



విద్యార్థులను అభినందిస్తున్న మూగుల కుమార్ యాదవ్ తదితరులు

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో షైన్ జూనియర్ కళాశాలల విద్యార్థులు మరోసారి జయకేతనం ఎగురవేశారని షైన్ విద్యా సంస్థల చైర్మన్ మూగుల కుమార్‌యాదవ్ అన్నారు. షైన్ జూనియర్ కళాశాలల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన విద్యార్థులను డైరెక్టర్లు పి.రాజేంద్రకుమార్, మూగుల రమ, జె.శ్రీనివాస్, ఐఐటీ కోఆర్డినేటర్లు మూగుల రమేష్ యాదవ్‌తో కలిసి కుమార్‌యాదవ్ అభినందించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. వినూత్న పద్ధతుల్లో విద్యాబోధన చేయడంతోనే ప్రతీ ఏడు ఇంటర్ ఫలితాల్లో షైన్ విద్యార్థులు వరుసగా జయకేతనాలు ఎగువేస్తున్నారన్నారు.

ఎంపీసీ ఫస్టియర్‌లో ఆర్.సంజయ్ 468, ఎం.సంజయ్ 467, జి.వికాస్ 467 మార్కులతో ఏడుగురు విద్యార్థులు 466 మార్కులు, 8మంది 465 మార్కులు సాధించారు. బైపీసీ ఫస్టియర్‌లో కె.సహస్ర 436, డి.ఇందు 436, వై.చందన 436, ఇ.సాహితి 436, బి.సాయినివేదిత 436 మార్కులు సాధించగా, ముగ్గురు విద్యార్థులు 434, ఇద్దరు 430 మార్కులు సాధించారు. ఎంపీసీ సెకండియర్‌లో వి.సరయు 992, పి.వేద 987 మార్కులు సాధించగా, ముగ్గురు విద్యార్థులు 986 సాధించగా, బైపీసీలో టి.హేమప్రియ 991, బి.శ్రీపూజ 990 మార్కులు సాధించారు. అలాగే ఎంపీసీ సెకండియర్‌లో 25 మందికి పైగా 750 మార్కులు, బైపీసీలో 20 మందికి పైగా 960 మార్కులు, ఫస్టియర్ ఎంపీసీలో 45 మందికి పైగా 460కి పైగా మార్కులు సాధించారు. బైపీసీలో 15 మంది విద్యార్థులకు పైగా 430 మార్కులు సాధించారు.

ఇంటర్ ఫలితాల్లో ఎస్ఆర్ విజయభేరి

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో ఎస్సార్ విద్యా సంస్థల విద్యార్థులు మరోమారు తిరుగు లేని జయకేతనం ఎగురవేశారని ఆ విద్యా సంస్థల చైర్మన్ ఎ.వరదారెడ్డి అన్నారు. బుధవారం ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను డైరెక్టర్లు మధుకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డిలతో కలిసి వరదారెడ్డి అభినందించారు. ఎంపీసీ ఫస్టియర్ విభాగంలో మేడిశెట్టి నాగ హర్షిత, కందుకూరి అనూష, ఎం.శరణ్య, బి.రిత్విక్, కె.ప్రజ్వలితరెడ్డి, టి.తారకరాము, డి.మోనల్, పి.ఆశ్రిత, ఐ.రష్మిత, బి.శ్రీనిధి, కె.హాసిని, ఎస్.విశాల్, ఎం.సాయి ప్రియ తదితరులు 468 మార్కులు సాధించారు.



పి. హన్సిక



కె.అనూష



సీహెచ్.వినయ్‌కుమార్

అలాగే బైపీసీలో చెన్న వినయ్‌కుమార్‌తోపాటు మరో ఇద్దరు 438 మార్కులు సాధించారు. ఎంఈసీలో ఇద్దరు విద్యార్థులు 495 మార్కులు సాధించగా, సీఈసీలో ముగ్గురు విద్యార్థులు 490కి పైగా మార్కులు సాధించారు. ఎంపీసీ సెకండియర్‌లో ఎస్.నందిత 993, జి.మణిదీప్‌రెడ్డి 992, జి. జగదీశ్వర్, కె.అనుదీప్, సీహెచ్. హన్సిక, పి.హన్సికలు 990 మార్కులు, ఎం. వైశాలి, ఎస్.వినూత్న, టి.ప్రభాస్, కె.సౌమ్య, జి.హర్షిత, ఎస్.వైష్ణవి, ఎస్.నమిత, పి.సాయివైష్ణవి తదితరులు 990 మార్కులు సాధించారు. బైపీసీలో వి.తేజస్విని 992, సీహెచ్.అక్షిత, సీహెచ్.తేజస్విని 990 మార్కులు సాధించారు.

శివాని విద్యార్థుల విశ్వరూపం



విద్యార్థులను అభినందిస్తున్న శివాని కళాశాల యాజమాన్యం

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో శివాని జూనియర్ కళాశాల విద్యార్థులు విశ్వరూపం ప్రదర్శించినట్లు ఆ కళాశాల కరస్పాండెంట్ టి.స్వామి అన్నారు. బుధవారం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ఇంటర్ ఫలితాల్లో ప్రతీ ఏడాది శివాని విద్యార్థులు కళాశాల పేరును రాష్ట్ర వ్యాప్తం చేస్తున్నారని కొనియాడారు. అనంతరం ప్రిన్సిపాళ్లు జి.సురేందర్‌రెడ్డి, వి.చంద్రమోహన్, డైరెక్టర్లు టి.రాజు, ఎస్.రమేష్, ఎ. మురళీధర్, వి.సురేష్, ఎస్.సంతోష్‌రెడ్డితో కలిసి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

ఫస్టియర్ ఎంపీసీ విభాగంలో చీర్ల సాయిజ 468, మేడిశెట్టి యశస్వినీ 467, వేల్పుల అజయ్ 467, పూజారి జెమిని 467, కొత్తకొండ ఆకాంక్ష 467, గుగులోత్ తరుణ్ 467 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో మూడు సుష్మిత 436, గుండ హన్సిక 436, కడారి కౌషిక్ 435, ఆరే హసిని 435, హనుమకొండ శివాని 435, కుమ్మరికుంట్ల జ్యోతిర్మయి 435 మార్కులు సాధించారు. సెకండియర్ ఎంపీసీ విభాగంలో పెసల చైతన్య 989, తిప్పారపు గణేష్ 989, రావుల నందిని 989, వెలుదండి హారిక 988, దాసరి శ్వేత 988 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో కంకటి హారిక 981 మార్కులు సాధించగా, బక్క సింధుజ 980 మార్కులు సాధించారు.

తేజస్ జయభేరి



ఎస్.వర్షిత్



జి.నక్షత్ర



డి.రత్నకుమారి

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో తేజస్ జూనియర్ కళాశాల విద్యార్థులు జయభేరి మోగించినట్లు ఆ కళాశాల డైరెక్టర్లు పి. అశోక్‌రెడ్డి, పి.మహేందర్‌రెడ్డి, ఎస్.కవిత ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం కళాశాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు. ఎంపీసీ ఫస్టియర్ విభాగంలో ఎస్. వర్షిత్ 466, బి.శశాంక్ 465, పి.రక్షిత 465, బి.రాజేష్ 464, ఎస్.మనీషా 464 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో జి.నక్షత్ర 429, ఆర్.సిరివల్లి 426 మార్కులు సాధించారు. ఎంపీసీ సెకండియర్‌లో డి.రత్నకుమారి 987, పి. అశ్రుత 986, ఇ.హేమ 982, కె.భవాని 982 మార్కులు సాధించారు.

రెజోనెన్స్ హవా



విద్యార్థులను అభినందిస్తున్న రెజోనెన్స్ యాజమాన్యం

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో రెజోనెన్స్ విద్యార్థులు హవా కొనసాగించారు. చైర్మన్ లెక్కల రాజిరెడ్డి, మహేందర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, రమ్య, గోపాల్ రావు విద్యార్థులను అభినందంచారు. ఎంపీసీ ఫస్టియర్‌లో బి. వెంకట్, టి. చందన, ఎం.కారుణ్య, వి.అన్వేష్, 468 మార్కులు సాధించారు. బైపీసీలో డి.త్రిలోచని, నిధాఫర్వీన్, 437 మార్కులు, బైపీసీ సెకండియర్‌లో కె. చంద్రహాసిని 992, ఎంపీసీలో జి. సంజయిని 989, ఎస్. కృష్ణచైతన్య 988 మార్కులు సాధించారు. వీరితో పాటు 180 మంది 460 మార్కులకు పైగా, 139 మంది 950కి పైగా మార్కులు సాధించారు.

ఇంటర్ ఫలితాల్లో ఏకశిల జయకేతనం

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో ఏకశిల విద్యార్థులు జయకేతనం ఎగురవేసినట్లు ఆ కళాశాల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను డైరెక్టర్ ఎం.తిరుపతిరెడ్డి, ప్రిన్సిపాళ్లు సుధాకర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, రాజిరెడ్డితో కలిసి ఆయన అభినందించారు. ఫస్టియర్ ఎంపీసీ విభాగంలో జె.లక్షణ 467, జి. స్నేహ 467, జె.ప్రతీశ్వర్ 455, జి.వీరేష్ 466, సీహెచ్.మేఘన 465, ఎ.వర్షిని 465, ఎ.సాహిత్య 465 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో వి.సంజన 436, కె.సాత్విక 436, కె.భవాని 435 మార్కులు సాధించారు. సీఈసీ విభాగంలో సుమయాతస్వీర్ 485, వి.శ్రీనిత్య



విద్యార్థులను అభినందిస్తున్న ఏకశిల కళాశాల చైర్మన్ తిరుపతిరెడ్డి తదితరులు

480 మార్కులు సాధించారు. సెకండియర్ ఎంపీసీ విభాగంలో డి.వర్షిత 988, టి.శ్రీవర్ధిని 987 మార్కులు సాధించగా, బైపీసీ విభాగంలో డి. సుమనశ్రీ 986, డి.పద్మరేఖ 986 మార్కులు సాధించగా, సీఈసీ విభాగంలో ఎస్కే హీన 986 మార్కులు సాధించారు.

విజయదుందుభి మోగించిన మోషన్ కళాశాల

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో రాజస్థాన్ కోట మోషన్ జూనియర్ కళాశాల రాష్ట్రస్థాయి మార్కులతో విజయదుందుభి మోగించిందని ఆ కళాశాల చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ హర్షం వ్యక్తం చేశారు. అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు బుధవారం కళాశాల ప్రాంగణంలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ.. విజయానికి తోడ్పాటు అందించిన అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డైరెక్టర్ చిర్ర గణేష్ గౌడ్‌తో కలిసి విద్యార్థులను అభినందించారు. ఇంటర్ ఎంపీసీ ఫస్టియర్‌లో గుండవేని అశ్విత 467, కొడుపాక ప్రహర్షిత 467, జక్కుల ధమాన్ 467, రాచర్ల హాసిక 466, గుడి వంశీప్రియ 466, కందకట్ల సుకన్య 465, బూర్ల వర్షిణి 464, డంపేటి శ్రీనిహ 464, మర్రి హేమంత్‌కుమార్ 464, కొత్తపల్లి వర్షిణి 463, లింగాల మనస్విని 463, శామంతుల శ్రీనిధి 462, అమరగొండ రిషిత 462, బైరి శ్రీహర్షిత్ 462, ముత్యజు నాయిని 460 మార్కులు సాధించారు. బైసీపీలో సాగుష్ట మహవీర్ 436, బండి రేణుక 436, గంద్ర షణ్ముఖశ్రీ 436, సోఫియా తబుస్సుమ్ 435, భూక్య హాశ్విక 433, బొమ్మ రిషిత 433, బొమ్మకంటి నిహారిక 432 మార్కులు సాధించారు.



అభినందన కార్యక్రమంలో మాట్లాడుతున్న వేణుగోపాల్

మెరిసిన సువిధ్య విద్యార్థులు

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో సువిధ్య జూనియర్ కళాశాల విద్యార్థులు ఫలితాల్లో మెరిశారు. ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మంచిమార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ కె.శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు ఎ.జితేందర్‌రెడ్డి, ఎస్.వెంకట్‌రెడ్డితో పాటు అధ్యాపక బృందం అభినందించారు. ఎంపీసీ సెకండ్ ఇయర్‌లో పి.శృతి 987 మార్కులు సాధించగా, కె.హరిణి 985 మార్కులు సాధించారు. ఎంపీసీ ఫస్ట్ ఇయర్‌లో పి.దేవిశ్రీ 465, ఎం.సిరిచందన 465, ఎస్.తేజియా బ్లేస్టీ 645, రోషిణి 462 మార్కులు సాధించారు. అలాగే బైపీసీ సెకండ్ ఇయర్‌లో పి. నిఖిల 976, బి.అమూల్య 973, ఫస్ట్‌ఇయర్‌లో తాంజియా యాస్మీన్ 423 మార్కులు సాధించారు.



పి.శృతి



కె.హరిణి

రామప్ప కళాశాల విజయకేతనం



వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో రామప్ప జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఫస్టియర్ బైపీసీలో జి. సాత్విక 435, ఎం. మనోజ్ఞ 429, ఎ.మిన్ను 429, ఎంపీసీలో బి.అక్షరశ్రీ 463, బి.స్నేహ 460 మార్కులు సాధించారు. ఎంపీసీ సెకండియర్‌లో బి.రిషిక 985 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ కరుణాకర్‌గౌడ్, తేజస్వీ, రామప్ప అకాడమీ చైర్మన్ చంద్రమోహన్ తదితరులు విద్యార్థులను అభినందించారు.

కృష్ణవేణి ప్రభంజనం

ఖమ్మం ఖానాపురం హవేలి ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో ఖమ్మం నగరంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాల విద్యార్థులు మార్కుల ప్రభంజనం సృష్టించారని కళాశాల యాజమాన్యం తెలిపింది. ఇంటర్‌ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో వీ హాసిని - 992/1000 వైష్ణవి - 992, నాగ చైతన్య 988, చాతుర్య 986 చందాన ప్రియ - 986, షణ్ముఖ నంద ఆదిత్య 986, శామ్ శ్రీనీర్ 984 రామ్ తేజ - 984, సంతోష్ కుమార్ 984 మార్కులు సాధించారని తెలిపారు. బైపీసీలో 1000 మార్కులకు సాయి కిరణ్ 989, సాద్విక్ 988, పూజిత 987, అయేషా తారసుమ్ 987, హరిప్రియ 983, జీషిత దేవి - 982, ఉమా శ్రీ - 981 మార్కులు సాధించా రు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు కే హాసిని 468 వివేక్ 467, వార్షిత 467, భరత్ 467, 466, సాదించిన విద్యార్థులు తరుణ్, యశస్వీ సంతోష్ రెడ్డి - రేవంత్ సాయి సంజన నిఖిల్, స్ఫూర్తిలు 466 మార్కులు సాధించారని తెలిపారు. బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను జ్యోత్స్న 438, 438 సిరి, 438, మహాలక్ష్మి 437, క్షీరజ, కె నవ్య, ఎ రోహిత్‌లు 436, స్వపరిక 434 సాధించి కళాశాల ప్రతిష్టను ఇనుమడించారని తెలిపారు.



విద్యార్థులను అబినందిస్తున్న కళాశాల డైరెక్టర్ యార్లగడ్డ వెంకట్వేరరావు

కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకుల సమష్టి కృషితోనే అత్యుత్తమ ఫలితాలు సాధించగలిగామని కృష్ణవేణి కళాశాల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్లు మాచవరపు కోటేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ గుర్రం రాంచంద్రయ్య, అకాడమిక్ ఇన్‌చార్జ్ ఏలూరి వంశీ కృష్ణ, నిరంజన్, అధ్యాపక బృందం పాల్గొన్నారు. కళాశాలలో జరిగిన విజయోత్సవ వేడుకలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు.

ఆల్ఫోర్స్ కళాశాల హవా

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాల విద్యార్థుల హవా కొనసాగింది. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఎంపీసీ ఫస్టియర్‌లో టి.శృతి 468, సీహెచ్. శ్రీహిత 468, ఎ.శశిప్రీతం 468, కె.రుత్విక్ 468, కె.స్రుజల్ 468, యం.శ్రీవర్ష 468, ప్రియామృతి 468, కె.వర్షిణి, ప్రసన్న, రుత్విక, లక్ష్మీప్రసన్న, అభిలాష్‌లకు 468 మార్కులు రాగా 65 మంది 467, 117 మంది 466 మార్కులు సాధించారు. బైపీసీలో బి.నీలిమ 438 మార్కులు, 8 మంది 437, 25 మంది 436 మార్కులు సాధించారు. ఎంపీసీ సెకండియర్‌లో కె.కార్తిక్‌బాబు, టి.సాహిత్య 993 మార్కులు సాధించగా మరో 10 మంది 990 మార్కులకు పైగా, 20 మంది 990 మార్కులు సాధించారు. బైపీసీలో నిఖిల్, అమిత, శ్రీనిధిలు 990 మార్కులు సాధించారు.

వ్యాక్సినేషన్ పట్ల నిర్లక్ష్యం తగదు

గూడూరు, ఏప్రిల్ 24 : వ్యాక్సినేషన్ పట్ల నిర్లక్ష్యం తగదని మహబూబాబాద్ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో అంబరీష అన్నారు. అయోధ్యపురం పీహెచ్‌సీ పరిధిలోని మర్రిమిట్ట, భూపతిపేట సబ్‌సెంటర్లలో బుధవారం వ్యాక్సినేషన్ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యాక్సినేషన్ పట్ల పిల్లల తల్లిదండ్రులు, వైద్య సిబ్బంది నిర్లక్ష్యం చేయొద్దన్నారు. అనంతరం వ్యాక్సినేషన్ యొక్క ఆవిష్కృతాన్ని వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ రాంబాబు, శ్రీనివాస్, లావణ్య, సిబ్బంది పాల్గొన్నారు.

జీపీ వాహనాలకు నిర్వహణ భారం

కిస్తీలు చెల్లించేందుకు కార్యదర్శుల సతమతం

▸▸ నిధులు లేక కొన్ని నెలలుగా పెండింగ్ ▸▸ సీజ్ చేస్తామని బ్యాంకు అధికారుల ఒత్తిడి

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 24: గ్రామ పంచాయతీల పరిధిలో పారిశుధ్య నిర్వహణలో భాగంగా కొనుగోలు చేసిన ట్రాక్టర్లు, ఆటో ట్రాలీల నిర్వహణ భారంగా మారింది. వాటి నెలవారి కిస్తీలు చెల్లించేందుకు కార్యదర్శులు సతమతమవుతున్నారు. డబ్బులు లేక నానాయాతన పడుతున్నారు.

కొత్త చట్టం మేరకు..

1994లో తీసుకొచ్చిన పంచాయతీరాజ్ చట్టంలో బాధ్యతలు, విధులు సరిగ్గా లేవని, అసంపూర్తిగా ఉందని దానిని గత ప్రభుత్వం రద్దు చేసి 2018లో కొత్త పంచాయతీరాజ్ చట్టాన్ని అమలులోకి తీసుకొచ్చింది. కొత్త చట్టంలో 'మన ఊరు- మన ప్రణాళిక'లో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లెప్రగతి కార్యక్రమం ద్వారా ప్రతీ గ్రామ పంచాయతీలో నర్సరీ ఏర్పాటు, మొక్కల పరిరక్షణ, డంపింగ్ యార్డు, సిగ్రిగేషన్ షెడ్ ఏర్పాటు చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. తడి, పొడి చెత్తను ఇంటింటి నుంచి సేకరించి డంపింగ్ యార్డుకు తరలించేందుకు ట్రాక్టర్లు, ఆటోట్రాలీలను గ్రామ పంచాయతీలకు వచ్చే గ్రాంటులో నుంచి సమకూర్చుకోవాలని ఉత్తర్వులు జారీ చేసింది. సరిపడా గ్రాంటు లేని గ్రామ పంచాయతీలు వాయిదాల పద్ధతిలో చెల్లించేవిధంగా వాహనాలు కొనుగోలు చేయాలని నిర్ణయించింది.

రెగ్యులర్ డ్రైవర్లు లేరు..

వాహనాల కొనుగోలుకు ఉత్తర్వులు ఇచ్చారు కానీ.. డ్రైవర్ల నియామకంపై ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేదు. దీంతో మల్టీపర్పస్ వర్కర్స్‌లోనే ఎవరో ఒకరు వాహనాలను డ్రైవింగ్ చేస్తూ నెట్టుకొస్తున్నారు. దీంతో అర్హతలు లేని డ్రైవర్లతో కార్యదర్శులకు తిప్పలు తప్పడం లేదు. డ్రైవింగ్ నైపుణ్యత లేని వారితో వాహనాలు మరమ్మతులకు గురికావడమో కాకుండా ప్రమాదాలకు గురై పోలీసు కేసుల వరకు వెళ్లిన సందర్భాలున్నాయి. ఈ క్రమంలో కార్యదర్శులను బాధ్యులు చేస్తూ పోలీసులు జరిమానాలు విధిస్తున్నారు. ఉన్న వారికి డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించాలనుకుంటే మల్టీపర్పస్ వర్కర్స్‌లో కావాల్సిన విద్యార్హతలు లేవు. విధి లేక లైసెన్స్ లేని వారితోనే వాహనాలను నడిపిస్తూ చెత్త సేకరణ చేస్తున్నారు. దీనివల్ల వాహనం తొందర్లోనే మరమ్మతులకు గురికావాల్సి వస్తోంది.

కొన్ని నెలలుగా పెండింగ్

2019 సంవత్సరంలో చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లు, ఆటో ట్రాలీలు కొనుగోలు చేశారు. వాహనానికి అయ్యే ఖర్చులో 20శాతం చెల్లించి, మిగతా డబ్బులు ప్రతీ నెలా వాయిదాల పద్ధతిలో చెల్లించేలా సర్పంచ్, కార్యదర్శులు ఒప్పందం చేసుకొని వాహనాలను దిగుమతి చేసుకున్నారు. ట్రాక్టర్‌కు నెలకు సుమారు రూ.15,000, ఆటో ట్రాలీకి సుమారు రూ.6000 కిస్తీ చెల్లించేలా ఐదేళ్లకాలం వ్యవధికి అంగీకారం కుదుర్చుకున్నారు. అప్పటి నుంచి సవ్యంగానే చెల్లించుకుంటూ వస్తున్నా కొన్ని నెలలుగా వాయిదాలు చెల్లించడానికి కార్యదర్శులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో సెంట్రల్ ఫైనాన్స్‌తో పాటు స్టేట్ ఫైనాన్స్ నిధులు, పన్నుల ద్వారా వచ్చే ఆదాయంతో సులువుగా చెల్లించగా, ప్రస్తుతం స్టేట్ ఫైనాన్స్ నిధులు కట్ కావడం, నెలకొకసారి వచ్చే సెంట్రల్ ఫైనాన్స్ నిధులు మూడు నెలలకోసారి రావడం, గ్రామ పంచాయతీల్లో ఖర్చులు పెరగడంతో కిస్తీలు చెల్లించడం తలకు మించిన భారమైంది. పైగా వాహనాల నిర్వహణకు నెలకు సుమారు రూ.15,000 వరకు ఖర్చు కావడం కిస్తీ చెల్లించడం అదనం భారమవుతోంది. దీంతో వాహనాలను సీజ్‌చేస్తామని బ్యాంకు అధికారులు కార్యదర్శులపై ఒత్తిడి తెస్తున్నారు.

డీజిల్ భారం

స్టేట్ ఫైనాన్స్ నిధులు కట్‌చేయడంతో ప్రతీ అవసరానికి గ్రామంలో పన్నుల రూపంలో వచ్చే డబ్బులతో పాటు సెంట్రల్ ఫైనాన్స్ ద్వారా వచ్చే నిధులే శరణ్యమయ్యాయి. ఆ నిధులు గ్రామపంచాయతీలోని కరెంట్ బిల్లు, మోటర్ రిపేర్ బిల్లు, మల్టీపర్పస్ వర్కర్ల వేతనాలకే సరిగ్గా సరిపోవడం లేదు. పైగా నెలకొకసారి వచ్చే సెంట్రల్ ఫైనాన్స్ నిధులు ఇప్పుడు మూణ్నెళ్లకో సారి విడుదుల చేస్తున్నారు. దీంతో చెత్త సేకరణ కోసం తిరిగే వాహనాల్లో డీజిల్ పోయాలంటే అదనపు భార మవుతోందని కార్యదర్శులు పేర్కొంటున్నారు. దీంతో రెండు మూడు రోజులకోసారి వాహనాలను బయటికి తీస్తుండటంతో ఇళ్లలలో చెత్త పేరుకుపోతోంది. మేజర్ గ్రామ పంచాయతీల్లో రెండు.. అంతకన్నా ఎక్కువ ట్రాక్టర్లు ఉంటేనే చెత్త సేకరణ సాధ్యమవుతుంది. అలాంటి గ్రామ పంచాయతీలో సైతం ఒక్క ట్రాక్టరే ఉండటంతో రెండు మూడు రోజులకోసారి చెత్త సేకరణ జరుగుతోంది.



వాహనాలు

హనుమకొండ జిల్లాలో మేజర్, మైనరు కలిపి 208 గ్రామ పంచాయతీలున్నాయి. 1000 జనాభా దాటిన ప్రతీ గ్రామ పంచాయతీకి ట్రాక్టర్, వెయ్యిలోపు ఉన్న పంచాయతీకి ఆటో ట్రాలీ తీసుకోవాలని నిర్ణయించారు. ఈ లెక్కన జిల్లాలో 130 ట్రాక్టర్లు, 78 ఆటో ట్రాలీలు తీసుకున్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో బస్సును ఢీకొట్టిన ద్విచక్ర వాహనం

- ▸▸ బస్సును ఢీకొట్టిన బైక్
- ▸▸ నలుగురు యువకుల మృతి
- ▸▸ ఒకే బైక్‌పై నలుగురి ప్రయాణం
- ▸▸ వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లందలో ఘటన

వర్ధన్నపేట రూరల్, ఏప్రిల్ 24 : బస్సును ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో నలుగురు యువకులు మృతి చెందారు. ఈ సంఘటన వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామ శివారులో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. వర్ధన్నపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన ప్రకారం వివరాలిలా వున్నాయి. పగడాల ట్రావెల్స్‌కు చెందిన ఓ ప్రైవేటు బస్సు వర్ధన్నపేట నుంచి వరంగల్ వైపు వెళ్తోంది. వరంగల్ నుంచి వర్ధన్నపేట వైపు ద్విచక్ర వాహనంపై నలుగురు యువకులు వస్తున్నారు. ఈ క్రమంలో ఇల్లంద గ్రామ శివారులోని ఆకేరు వాగు బ్రిడ్జి సమీపంలో ద్విచక్ర వాహనం ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొట్టింది. దీంతో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువకుడు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో కన్నుమూశాడు. మృతుల్లో వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన మల్లెపాక సిద్దు(18), పొన్నాల రనిల్‌కుమార్(19), కాశిమర్ల వరుణ్‌తేజ్(18) కాగా, మరొకరు వర్ధన్నపేటకు చెందిన పొన్నం గణేష్(18)లుగా పోలీసులు గుర్తించారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను వర్ధన్నపేటలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎంకు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, సీఐ సూర్యప్రకాష్, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌లు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.






మృతి చెందిన మల్లెపాక సిద్దు | కాశిమర్ల వరుణ్ తేజ






మృతి చెందిన పొన్నం గణేష్ | పొన్నాల రనిల్ కుమార్

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
7
జనగామ
గురువారం 25 ఏప్రిల్ 2024



జల పరీక్ష.. ఆరోగ్య రక్ష

జఫర్‌గఢ్ మండలం సాగరంలో నీటి నాణ్యత పరీక్షలు చేస్తున్న జీపీ సిబ్బంది





తాగునీటి నాణ్యత పరీక్షల కిట్

- తాగునీటికి నాణ్యత పరీక్షలు
- కలుషిత నివారణకు సర్కార్ చర్యలు
- గ్రామ పంచాయతీలకు క్లోరోస్కోప్ కిట్ల పంపిణీ
- ప్రతీ రోజు మూడు చోట్ల క్వాలిటీ టెస్టులు
- నిర్వహణపై శిక్షణ
- వ్యాధులను కట్టడి చేయడమే లక్ష్యం

జఫర్‌గడ్, ఏప్రిల్ 24 : మనం రోజువారీ తాగే నీరు పరిశుభ్రంగా లేకపోతే అనేక రోగాలు వచ్చే అవకాశం ఉంటుంది. స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే సదుద్దేశంతో గత ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం అమల్లోకి తెచ్చింది. కానీ పైపులైన్లు, గేట్‌వాల్వ్ లీకేజీలు, నీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయకపోవడం వంటి కారణాల వల్ల శుద్ధజలం కలుషితమవుతోంది. దీనికి తోడు కొన్ని చోట్ల బోర్లు, చేతిపంపులు, రక్షిత మంచి నీటి బావుల నుంచి ట్యాంకులకు నీటిని నేరుగా సరఫరా చేస్తున్నారు. వేసవి నేపథ్యంలో భూగర్భ జలాలు అడుగంటుతూండడంతో బోర్లు, బావుల్లో నీరు కలుషితమయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో తాగునీరు కలుషితం కాకుండా స్వచ్ఛమైన నీటిని ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. నీటి నాణ్యత తెలుసుకునేందుకు నీటి పరీక్షల నిర్వహణ ప్రక్రియకు జిల్లాలో ఇటీవల శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందుకు అవసరమైన కిట్లను (క్లోరోస్కోప్ కిట్లు) సంబంధిత అధికారులు ఆయా గ్రామ పంచాయతీలకు పంపిణీ చేశారు. నీటి పరీక్షలు ఏ విధంగా చేయాలో గ్రామీణ నీటి సరఫరా విభాగం, మిషన్ భగీరథ అధికారులు పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. క్షేత్ర స్థాయిలో కార్యదర్శులు నాణ్యత పరీక్షలు చేస్తున్నారు.

ప్రతీ గ్రామ పంచాయతీకి కిట్ అందజేత..

జిల్లాలోని 12 మండలాల పరిధిలో మొత్తం 281 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఆయా గ్రామాల జనాభా మొత్తానికి స్థానికంగా ఉండే నీటి ట్యాంకులు, ప్రత్యేకంగా నిర్మించిన ట్యాంకుల ద్వారా మిషన్ భగీరథ నీరు సరఫరా అవుతోంది. అయితే ట్యాంకులను ప్రతి నెలా మూడు సార్లు శుభ్రం చేయాల్సి ఉండగా, చాలా చోట్ల నిర్లక్ష్యం చేస్తున్నారు. అలాగే తరచూ ఏదో ఒక చోట పైపుల లీకేజీ జరుగుతోంది. ఫలితంగా అపరిశుభ్ర నీరు సరఫరా అవుతున్నా పట్టించుకునే వారు లేకుండా పోయారు. ఈ నేపథ్యంలో నీటి నాణ్యతను పరీక్షించేందుకు ప్రతీ గ్రామ పంచాయతీకి ఒక క్లోరోస్కోప్ కిట్ చొప్పున అందజేశారు. ఒక్కో కిట్‌లో నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించేందుకు రసాయనాలు, పరీక్ష నాళిక, నాణ్యతను సూచించే పత్రం, ఒక స్టాండ్, శుభ్రం చేసేందుకు బ్రష్‌లు ఉన్నాయి.

వ్యాధుల నివారణకు దోహదం...

భగీరథ పేరుతో ఇంటింటికీ తాగునీటిని సరఫరా చేస్తున్నారు. నల్లాల ద్వారా భగీరథ నీళ్లనే సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం, అధికారులు చెబుతున్నా.. కొన్ని గ్రామాల్లో స్థానిక బోరు బావుల నీటిని సైతం భగీరథ నీళ్లతో పాటు సరఫరా చేస్తున్నారు. అక్కడక్కడా పైపులైన్ లీకేజీలు, నిర్వహణ లోపాలు, స్థానిక బోరు బావుల నీరు కలిసిపోవడంతో కలుషితమయ్యే అవకాశం ఏర్పడింది. గ్రామాల్లో కలుషిత నీటి కారణంగా వ్యాధులు వ్యాపిస్తుండగా, ఒక్కోసారి అతిసారం కారణంగా అస్వస్థతకు గురవుతుంటారు. ఇలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామాల్లోని ప్రతీ నీటి వనరుని పరీక్షించాల్సి ఉంటుంది. ఆ నీరు తాగడానికి అనుకూలంగా ఉందా..? అనే విషయాన్ని రిజిస్టర్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. నీటి పరీక్షల వల్ల ప్రజలకు శుద్ధ నీరు సరఫరా అయి వ్యాధుల నియంత్రణకు దోహదపడుతుంది.



షాపల్లిలో నీటి పరీక్షలు నిర్వహిస్తున్న జీపీ సిబ్బంది

నాణ్యత లోపిస్తే ప్రత్యామ్నాయ చర్యలు..

గ్రిడ్ ద్వారా ట్యాంకుల్లోకి నీరు చేరుతుంది. మొదట కిట్టుతో ట్యాంకు వద్ద నీటిని పరీక్షిస్తారు. మళ్లీ గ్రామంలోని మధ్యలో నల్లా వద్ద, చివరి ఇంటి నల్లా వద్ద నమూనాలు సేకరించి నీటి నాణ్యత పరీక్షలు చేస్తారు. ఆ వివరాలను ఎప్పటికపుడు రిజిస్టర్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. నాణ్యతా లోపం ఉందని నిర్ధారణకు వస్తే సంబంధిత అధికారులకు తెలియజేసి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తారు. ఈ ప్రకియ నిరంతరం కొనసాగుతుంది.

వినియోగిస్తేనే ప్రయోజనం..

కిట్లతో నీటి నాణ్యత పరీక్షలు చేయడంతో ప్రజలకు శుద్ధ నీరు అందే అవకాశం ఉంటుంది. కానీ కొన్ని రోజులు చేసి మూలన పడేస్తే ప్రభుత్వ ఉద్దేశం మూలన పడుతుంది. గతంలో నీటి నాణ్యత పరీక్షల కిట్లు ఆర్భాటంగా పంపిణీ చేసినా.. వాటిని సరిగా వినియోగించలేదన్న విమర్శలు ఉన్నాయి. పంచాయతీ కార్యదర్శులు, బిల్ కలెక్టర్‌లు, కారోబార్లు వీటిపై దృష్టి సారించాల్సి ఉండగా.. అప్పట్లో చాలా చోట్ల నిర్లక్ష్యంగా వదిలేశారు. ప్రస్తుతం పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. వేసవితో తాగునీటి కష్టాలు ఆరంభమయ్యాయి. ఈ సారి గతంలో వలె కాకుండా పక్కాగా నిర్వహిస్తే ప్రజలకు స్వచ్ఛ జలం సరఫరా చేయడంతో పాటు ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది. నీటి పరీక్షలు నిరంతరం జరిగేలా ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

శుద్ధ జలం అందించడమే లక్ష్యం..



శ్రీకాంత్, ఈఈ, ఆర్‌డబ్ల్యుఎస్ (మిషన్ భగీరథ), జనగామ జిల్లా ప్రజలకు పరిశుభ్రమైన తాగునీటిని అందించడమే లక్ష్యం. ఇందుకోసం గ్రామాల్లో మిషన్ భగీరథ ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నాం. అయితే లీకేజీలు, ట్యాంకులను శుభ్రపరచకపోవడం, క్లోరినేషన్ చేయకపోవడం, స్థానిక నీటి వనరుల వాడకం వంటి కారణాల వల్ల కలుషిత నీరు చేరకుండా.. స్వచ్ఛమైన నీటిని అందించేందుకు ప్రభుత్వం నీటి నాణ్యత పరీక్షల నిర్వహణకు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు నీటి పరీక్షల కోసం ప్రతీ గ్రామ పంచాయతీకి క్లోరోస్కోప్ కిట్లను అందించాం. నాణ్యత పరీక్షలు చేసే విధానంపై గ్రామ కార్యదర్శులకు అవగాహన కల్పించాం. ప్రతీ రోజు గ్రామంలో మూడు చోట్ల నీటి పరీక్షలు నిర్వహించి.. విధిగా రిజిస్టర్‌లో నమోదు చేస్తాం. నీటి నాణ్యతలో లోపాలు ఉన్నట్లు నిర్ధారణ అయితే వెంటనే పరిశుభ్రమైన నీటిని సరఫరా చేసేందుకు ఆయా గ్రామ పంచాయతీలు ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతాయి.

ఇంటర్ ఫలితాల్లో
అమ్మాయిలదే పైచేయి

ఫస్టియర్ జనరల్‌లో 19, వొకేషనల్‌లో జిల్లా 29వ స్థానం

సెకండియర్ జనరల్‌లో 18, వొకేషనల్‌లో 27వ స్థానం



డి.నవ్యశ్రీ 986 (బైపీసీ) | అనూష 968(ఎంపీసీ) | కార్తీక 967(బీపీసీ) | కల్యాణి 966(బైపీసీ) | అక్షిత 964(ఎంపీసీ)

జనగామ కల్చరల్, ఏప్రిల్ 24: జిల్లాల్లో ఇంటర్ ఫలితాల్లో బాలికల హవా కొనసాగింది. బుధవారం విద్యా శాఖ ఇంటర్ ఫలితాలను వెల్లడించింది. ఫస్టియర్ జనరల్‌లో జిల్లా 19వ స్థానంలో నిలవగా, ఒకేషనల్‌లో 29వ స్థానంలో నిలిచింది. అదేవిధంగా సెకండియర్ జనరల్ లో 18, ఒకేషనల్‌లో 27వ స్థానంలో నిలిచింది.

జిల్లాలో సెకండియర్ జనరల్ విద్యార్థులు మొత్తం 3093 మంది పరీక్షలు రాయగా 2010 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తంగా 64.99 శాతం మంది విద్యార్థులు పరీక్షల్లో గట్టెక్కారు. వొకేషనల్ విభాగంలో 1047 మంది విద్యార్థులకు గాను 627 మంది ఉత్తీర్ణులు కాగా 59.89% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అదే విధంగా ఇంటర్ ఫస్టియర్ జనరల్ విభాగంలో 3166 మందికి గాను 1747 మంది తో మొత్తం 55.18%, ఫస్టియర్ ఒకేషనల్ విభాగంలో 1197 మందికి గాను 529 మందితో 44.19% విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

బాలురలో ఫస్టియర్‌లో 1862 విద్యార్థులకు గాను 724 మంది ఉత్తీర్ణత సాధించగా మొత్తం మీద 38.88% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బాలికల్లో 2501 మంది విద్యార్థులకు గాను 1602 మందితో 64.05% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. సెకండీయర్ బాలురలో 1773 మందికి 908 మంది ఉత్తీర్ణులు కాగా 51.21%, బాలికల్లో 1784 మందికి గాను 1300 మందితో 72.87% ఉత్తీర్ణత సాధించారు.

ఇంటర్‌లో తగ్గిన ర్యాంకు

ఇంటర్ ఫలితాల్లో జనగామ జిల్లా గతంలో 8వ స్థానంలో నిలవగా ఈ సంవత్సరం 19వ సానానికి పడిపోయింది. 2023-24 విద్యా సంవత్సరానికి గాను సెకండీయర్‌లో 4140 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 2637 మంది ఉత్తీర్ణులయ్యారు. పూర్వం 66.81% ఉత్తీర్ణత సాధించిన జనగామ జిల్లా ఈ సంవత్సరం 63.86% ఉత్తీర్ణత సాధించింది.

ఫెయిలయ్యామని.. ప్రాణం తీసుకున్నారు

- మానుకోట జిల్లాలో ఇద్దరు ఇంటర్ విద్యార్థినుల ఆత్మహత్య
- ఉరేసుకుని ఒకరు, బావిలో దూకి మరొకరు బలవన్మరణం
- చిల్కోడు, రెడ్యాల గ్రామాల్లో విషాదం



భార్గవి (ఫైల్) | అశ్విని (ఫైల్)

డోర్నకల్ / మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 24 : ఇంటర్‌లో ఫెయిలయ్యామని మనస్తాపానికి గురైన ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు మహబూబాబాద్ జిల్లాలో బుధవారం జరిగాయి. ఈ రెండు వేర్వేరు ఘటనలతో ఆయా గ్రామాల్లో విషాద చాయలు అలముకోగా.. కుటుంబసభ్యులు, వారి స్నేహితులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ ఘటనలకు సంబంధించిన వివరాలివీ.. డోర్నకల్ మండలంలోని చిల్కోడు గ్రామానికి చెందిన

మిగతా 10వ పేజీలో...

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

- కనుల పండువగా శివ కల్యాణం
- శివాలయానికి పోటెత్తిన భక్తజనం
- ముగిసిన ఉత్సవాలు





శివ పార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న వేద పండితులు, ధ్వజస్తంభానికి పూజలు నిర్వహిస్తున్న మహిళలు

జఫర్‌గడ్, ఏప్రిల్ 24: మండల కేంద్రంలోని శ్రీ ఉమా నీలకంఠ పరమేశ్వర స్వామి దేవాలయం (శివాలయం) లో ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠాపన మహోత్సవం వైభవోపేతంగా జరిగింది. ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు బుధవారం ఉదయం ఆలయాల అభివృద్ధి కమిటీ ప్రతినిధులు, ఆలయ పండితులు యెల్లంబట్ల శశిధర్ శర్మ పర్యవేక్షణలో.. వేద పండితులు సీతారామశర్మ, అన్నావజ్జుల భరత్‌శర్మ, తదితర వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాలు, భక్తుల జయజయధ్వానాల మధ్య అశేష భక్త జనుల సమక్షంలో స్వామి వారి ఆలయం ఎదుట యంత్ర సహిత నూతన ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. అనంతరం భక్తులు నీలకంఠుడిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

కనులపండువగా శివకల్యాణం...

ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి ఆలయ ఆవరణలో శివ పార్వతుల కల్యాణం నిర్వహించారు. భాజాభజంత్రీల నడుమ అలంకృత శివ పార్వతుల ఉత్సవ మూర్తులను వేదికపైకి తీసుకవచ్చారు. స్వామి వారి కల్యాణ ఉత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. కమిటీ ప్రతినిధులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరై కల్యాణాన్ని కనులారా వీక్షించి తరించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. స్థానిక ముస్లింలు భక్తులకు మజ్జిగ అందించి మతసామరస్యాన్ని చాటి చెప్పారు.

ఈ వేడుకల్లో ఎస్ఐ శీలం రవి యాదవ్, కమిటీ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, గౌరవ అధ్యక్షులు అన్నెబోయిన భిక్షపతి, ప్రతినిధులు కన్న సోమశేఖర్, తాటికాయల యాకయ్య, జ్యోతి యాకయ్య, సింగారపు రమేశ్, ఇల్లందుల మొగిలి, దాంశెట్టి సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మిల్లుల్లో కోతలు ఉండవు



జనగామ మార్కెట్ సెంటర్‌లో ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలిస్తున్న డీఎస్ చౌహాన్

జనగామ, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ధాన్యానికి సంబంధించి మిల్లుల్లో ఇక నుంచి ఎలాంటి కోతలు ఉండబోవని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ డీఎస్ చౌహాన్ అన్నారు. మిల్లర్లు కోతలు విధించినట్లయితే సెంటర్లలో ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబరు ద్వారా ఉన్నతాధికారులకు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. జనగామ మండలం పెంబర్తి, లింగాలఘణపురం మండలం నెల్లుట్ల, జనగామ వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కొనుగోళ్లను బుధవారం ఆయన పరిశీలించారు. ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నప్పుడు సెంటర్లలో ఉన్న ధాన్యం కుప్పలపై టార్పాలిన్లు తీసి ఉంచుకోవాలని సూచించారు. వర్షాల భయంతో కొంత మంది రైతులు ముందస్తుగా వరి కోస్తున్నారని, దీంతో ధాన్యం తేమ శాతం అధికంగా వస్తోందని అన్నారు. పూర్తిగా కోతకు వచ్చినప్పుడే కోసేలా రైతులకు క్షేత్రస్థాయిలోని ఏఈవోల ద్వారా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పెంబర్తి సెంటర్ రికార్డులను పరిశీలించారు. ధాన్యం అమ్మిన ప్రతీ రైతు ఫోన్ నంబర్‌ను రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. ఈ సందర్భంగా ధాన్యాన్ని అమ్మిన ఓ రైతుకు ఫోన్ చేసి మాట్లాడారు. ధాన్యం అమ్మిన డబ్బులు వచ్చాయా అని రైతును అడగగా వచ్చాయని చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో కాంటా తర్వాత రైతులకు రశీదు ఇస్తున్నామని, మిల్లుల్లో తేడా వస్తే ఆ అంశాన్ని అధికారులు చూసుకుంటారని, రైతులు మిల్లర్ల చుట్టూ తిరగాల్సిన అవసరమే లేదని తేల్చి చెప్పారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి అవకతవకలు జరగకుండా, దళారుల ప్రమేయం లేకుండా చూస్తున్నామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వ్యవసాయ, మార్కెటింగ్, సివిల్ సప్లయీస్ శాఖలు కలిసి టీమ్ వర్క్ చేసుకుంటూ ముందుకు పోతున్నామన్నారు. రాష్ట్రంలో గత సీజన్ కంటే ముందుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 7 వేల సెంటర్లను తెరిచామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. చివరి గింజను కొనే వరకు రాష్ట్రవ్యాప్తంగా ఏ సెంటర్లను కూడా మూసివేసేది లేదని స్పష్టం చేశారు. సెంటర్లకు ధాన్యం ఎక్కువగా వచ్చే చోట అవసరమైతే అదనంగా మరో సెంటర్‌ను కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. సెంటర్లలో అవసరమైనన్ని టార్పాలిన్లను అందుబాటులో ఉంచామని, మరిన్ని అవసరమైతే స్థానికంగా కొనుగోలు చేసుకోవడానికి అదనపు కలెక్టర్‌లకు అధికారాలు ఇచ్చామని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా 40 మండలాలు ప్రభావితం అయ్యాయని తెలిపారు. కేవలం 138 సెంటర్లలో మాత్రమే ధాన్యం తడిసిందని తెలిపారు. ఆఖరి గింజ వరకు ఎంఎస్‌పీ ప్రకారం కొంటామని, ఈ విషయంలో రైతులు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని సూచించారు. వర్షాలు వచ్చినప్పటికీ ధాన్యం తడవకుండా అధికారులు చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఆయన వెంట కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, జనగామ ఆర్డీవో కొమురయ్య జిల్లా సివిల్ సప్లయీస్ అధికారి రోజారాణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్‌కుమార్, డీఆర్‌డీవో మొగులప్ప, జిల్లా మార్కెటింగ్ అధికారి నరేంద్ర తదితరులు ఉన్నారు.

మినీ బ్యాంకులో మోసం

రూ. 18 వేలు కాజేసిన నిర్వాహకుడు

పాలకుర్తి, ఏప్రిల్ 24: గ్రామీణ ప్రజలకు సేవలు మరింత చేరువ చేసేందుకు ఏర్పాటు చేసిన మినీ బ్యాంకులు మోసాలకు కేంద్రాలుగా మారుతున్నాయి. ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని పాలకుర్తి మండలం దర్దెపల్లి మినీ బ్యాంకు నిర్వాహకుడు ఓ రైతు ఖాతాలోని రూ.18 వేలు కాజేసిన ఘటన ఆలస్యంగా బయటపడింది. బాధిత రైతు కొనకటి వెంకన్న తన ఖాతాలోని బ్యాలెన్స్ చేసుకునేందుకు ఈనెల 2న గ్రామంలోని మినీ బ్యాంకుకు వెళ్లాడు. బ్యాలెన్స్ చూడమని చెప్పి నిర్వాహకుడుకి ఆధార్ కార్డు, బ్యాంకు బుక్‌ను అందచేశాడు. బయోమెట్రిక్ తీసుకున్న అనంతరం బ్యాంకు నిర్వాహకుడు ఈ ఖాతాలో రూ.2 వేలు మాత్రమే ఉన్నాయని చెప్పడంతో ఆ మొత్తాన్ని డ్రా చేసుకొని వెళ్లాడు. అయితే అదే అకౌంట్‌లో రైతు బంధు, పీఎం కిసాన్ సమ్మాన్ డబ్బులు జమ అయిన విషయం మెసేజ్ ద్వారా తెలుసుకొని ఈ నెల 20న పాలకుర్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచికి వెళ్లి తన ఖాతాకు సంబంధించిన స్టేట్‌మెంటు తీసుకున్నాడు. రైతు ఖాతాలో ఉన్న రూ.20 వేలను ఈ నెల 2న డ్రా చేసినట్లు మేనేజర్ తెలిపారు. దీంతో అవాక్కైన రైతు వెంకన్న తనకు జరిగిన మోసాన్ని మేనేజర్‌కు వివరించాడు. సదరు బ్యాంకు మేనేజర్ నిర్వాహకుడిని పిలిచి డ్రా చేసిన మొత్తం సొమ్మును వెంటనే అప్పగించాలని ఆదేశించారు. ఇదే విషయమై ఈ నెల 22న బాధిత రైతు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పారాణి ఆరకముందే పరలోకాలకు..

- పెళ్లైన మరుసటి రోజే రోడ్డు ప్రమాదం
- దైవ దర్శనానికి వెళ్లివస్తుండగా ఘటన
- చికిత్స పొందుతూ వధువు మృతి
- భర్త, అత్తకు తీవ్ర గాయాలు
- శోకసంద్రంలో ఇరు కుటుంబాలు



మృతి చెందిన స్వాతి (ఫైల్)

నర్మెట, ఏప్రిల్ 24 : పెళ్లి పందిరి తీయనేలేదు.. నుదుట తిలకం తొలగనేలేదు.. జిలకర బెల్లం పోనేలుదు.. కాళ్ల పారణి ఆరనేలేదు.. అంతలోనే ఆ నవ వధువు కలలు కల్లలయ్యాయి. అందరూ సంతోషంగా ఉండాలని, అందుకు ఆ దేవుడి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ భర్త, అత్తమామలతో కలిసి సంతోషంగా దైవ దర్శనానికి వెళ్లిన ఆమె ఆనందాన్ని విధి చూసి ఓర్వలేకపోయింది. ఆ కుటుంబాన్ని రోడ్డు ప్రమాదానికి గురిచేసింది. ఈ ఘటనలో వధువు శాశ్వతంగా కన్నుమూసింది. జనగామ జిల్లాలో జరిగిన ఈ దుర్ఘటనకు సంబంధించి గ్రామస్థులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.

నర్మెట మండలం వెల్దండ గ్రామానికి చెందిన గూటం యాదగిరి కుమార్తె స్వాతి(23)కి హనుమకొండ గోపాల్‌పూర్‌కు చెందిన దామెర సురేందర్ కౌసల్యల కుమారుడు తిలక్‌కు ఈనెల 21న ఆదివారం జనగామలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా వివాహం జరిపించారు. అనంతరం సోమవారం దైవ దర్శనం చేసుకొని మంగళవారం రిసెప్షన్ పెట్టుకుందామని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా సోమవారం దైవ దర్శనం కోసం భర్త తిలక్, అత్తమామలు సురేందర్ కౌసల్య, స్వాతికి తోడుగా వెళ్లిన విద్య మొత్తం ఐదుగురు కారులో వేములవాడకు వెళ్లి దైవ దర్శనం చేసుకున్నారు. తమ నూతన జీవితం బాగుండాలని మొక్కుకున్నారు. దర్శనం పూర్తి చేసుకొని తిరిగి వస్తున్న క్రమంలో కరీంనగర్ సమీపంలో వాహనం అదుపు తప్పి బోల్తాపడింది. దీంతో స్వాతి తలకు తీవ్ర గాయాలు కాగా భర్త తిలక్, అత్త కౌస్యలకు కాళ్లు చేతులు విరిగాయి. మిగతా ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే వారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ స్వాతి బుధవారం మృతి చెందింది. రిసెప్షన్ కూడా జరగకముందే వధువు కన్నుమూయడంతో ఇరు కుటుంబాల్లో విషాదం నెలకొంది.

త్వరలోనే మామునూరుకు విమాన సేవలు

- వరంగల్‌లో కాషాయ జెండా ఎగురవేస్తాం..
- బీజేపీ వరంగల్ లోక్‌సభ అభ్యర్థి అరూరి రమేష్



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్

మిల్స్‌కాలనీ(వరంగల్), ఏప్రిల్ 24: లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడిన నెలరోజుల్లోనే వరంగల్ విమానాశ్రయం నుంచి విమానాలు ఎగురుతాయని భారతీయ జనతా పార్టీ వరంగల్ అభ్యర్థి అరూరి రమేష్ పేర్కొన్నారు. బుధవారం తన తొలిసెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేసి న అనంతరం ఆయన వరంగల్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడారు. గతేడాది జూలై 8న వరంగల్‌లోని మామునూరు ఎయిర్‌పోర్టు ప్రాంగణంలో కాలు పెట్టిన నాటి నుంచి మోదీ వరంగల్‌లో ఎయిర్‌పోర్టును ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారన్నారు. వరంగల్‌కు కేంద్రంలో ఇప్పటి వరకు సరైన ప్రాతినిధ్యం లేదని, తనకు ఓటేస్తే వరంగల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. సమగ్రాభివృద్ధి కోసం ప్రజలంతా ఓటేసి ఆశీర్వదించాలన్నారు. తనపై నమ్మకం ఉంచి బీజేపీ టికెట్ కేటాయించిన బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు చెబుతున్నానన్నారు. వరంగల్ లోక్‌సభ సీటుపై కాషాయ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. దేశ ప్రజలంతా ప్రధాని మోదీపై విశ్వాసంతో ఉన్నారని అరూరి తెలిపారు. దేశంలోని సర్వేలన్నీ బీజేపీ గెలుపునే సూచిస్తున్నాయని, దేశంలో మోదీ హవా నడుస్తోందన్నారు. రాష్ట్రంలోని లోక్‌సభ సీట్లన్నీ బీజేపీవేనని ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి వరంగల్‌ను కేంద్రం నిధులతో సమగ్రాభివృద్ధి చేస్తానన్నారు. వరంగల్‌కు స్మార్ట్ సిటీ, అమృత్ తదితర పథకాలు బీజేపీనే ఇచ్చిందన్నారు. ఇక గురువారం తాను దాఖలు చేయనున్న రెండోసెట్ నామినేషన్‌కు నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు, పార్లమెంట్ ప్రభారి మురళీధర్ గౌడ్, వరంగల్, హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల అధ్యక్షులు గంట రవికుమార్, రావు పద్మ, నిశిధర్‌రెడ్డి, నాయకులు కాశీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రెండో సెట్ నామినేషన్ దాఖలు

అరూరి రమేష్ గురువారం మరో సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేయనున్నారు. ఈ సందర్భంగా గురువారం వరంగల్‌లో భారీ ర్యాలీ నిర్వహించనుండగా కార్యక్రమానికి ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ హాజరు కానున్నారు. భారీ ర్యాలీ అనంతరం పుష్కర్ సింగ్ సమక్షంలో రెండో నామినేషన్ సెట్‌ను రిటర్నింగ్ అధికారికి అందించనున్నారు.

మోదీ చరిష్మాతో బీజేపీ వైపు నాయకుల చూపు

హనుమకొండ టౌన్: మోదీ చరిష్మాతో ఇతర పార్టీల నాయకులు బీజేపీ వైపు చూస్తున్నారని, ఆయా పార్టీల్లోని కార్యకర్తలు బీజేపీలోకి చేరేందుకు ఉత్సాహంగా ముందుకొస్తున్నారని వరంగల్ లోక్‌సభ అభ్యర్థి అరూరి రమేశ్ అన్నారు. బుధవారం హంటర్‌రోడ్డులోని వరంగల్ బీజేపీ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో బీఆర్ఎస్ నాయకుడు, కాజీపేట మండల రైతు బంధు కో-ఆర్డినేటర్ కంకణాల సంపత్‌రెడ్డి బీజేపీ పార్టీలో చేరారు. లోక్‌సభ అభ్యర్థి అరూరి కాషాయం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అరూరి మాట్లాడుతూ.. దేశాన్ని సుభిక్షంగా ఉంచుతూ, సుస్థిర పాలన చేస్తున్న మోదీ మూడోసారి ప్రధానిగా గెలవాలంటే వరంగల్ లోక్‌సభ పరిధిలోని ప్రజలు తనను అత్యధిక మెజారిటీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపించాలని అభ్యర్థించారు. మోదీ బృందంలో తనకు స్థానం కల్పిస్తే వరంగల్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో మార్తినేని ధర్మారావు, హనుమకొండ, వరంగల్ జిల్లా అధ్యక్షులు పద్మ, రవికుమార్, కేశవరెడ్డి, కార్పొరేటర్లు అనిత, అభినవ్ భాస్కర్ పాల్గొన్నారు.

మోదీని విమర్శించే స్థాయి రేవంత్‌రెడ్డికి లేదు

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 24: ప్రధాని నరేంద్రమోదీని విమర్శించే స్థాయి సీఎం రేవంత్‌రెడ్డికి లేదని బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మడికొండ సభలో పరిపక్వత లేని భాషతో మాట్లాడాడని మండిపడ్డారు. మోసాల పునాదులపై రేవంత్ సీఎం అయ్యాడని విమర్శించారు. ఆరు గ్యారంటీలు అమలుచేయలేని చేతగాని దద్దమ్మ కాంగ్రెస్ పార్టీ వరంగల్‌ను అభివృద్ధి చేసింది మోదీ అనే విషయం మరువద్దన్నారు. ఎంఐఎం పార్టీకి తలొగ్గి బీజేపీపై విమర్శలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. మతం పేరుతో మైనారిటీల ఓట్లడిగే పార్టీ కాంగ్రెస్ అనే విషయం గుర్తుపెట్టుకోవాలన్నారు. రేవంత్‌రెడ్డి చెప్పే అబద్ధాలు విని మరో సారి మోసపోవడానికి వరంగల్ ప్రజలు సిద్ధంగా లేరన్నారు. జైలు, బెయిల్ మీద బతుకుతున్న పార్టీ కాం గ్రెస్ అని ఎద్దేవా చేశారు. కనీస అవగాహన లేని వ్యక్తి ముఖ్యమంత్రి కావ డం తెలంగాణ ప్రజల దురదృష్టమన్నారు.

కోలాహలంగా రాష్ట్రస్థాయి
హ్యాండ్‌బాల్ టాలెంట్ హంట్



మాట్లాడుతున్న కేయూ వీసీ తాటికొండ రమేశ్

వరంగల్ స్పోర్ట్స్, ఏప్రిల్ 24: తెలంగాణ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలోని (జేఎన్ఎస్) హ్యాండ్‌బాల్ కోర్టులో బుధవారం రాష్ట్రస్థాయి టాలెంట్‌హంట్ హ్యాండ్‌బాల్ పోటీలు కోలాహలంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి కేయూ వైస్‌చాన్స్‌లర్ తాటికొండ రమేశ్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడాపోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబర్చి జాతీయస్థాయిలో రాణించి జిల్లా ఖ్యాతిని నిలపాలన్నారు. హ్యాండ్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్యామల పవన్‌కుమార్ మాట్లాడుతూ.. అండర్ -15 బాలుర విభాగంలో నిర్వహిస్తున్న పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారని వెల్లడించారు. ఈ క్రీడాపోటీలు మూడురోజులపాటు లీగ్ కమ్ నాకౌంట్ పద్ధతిన నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో హనుమకొండ డీవైఎస్‌వో అశోక్‌కుమార్, ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బైరబోయిన కైలాష్‌యాదవ్, ఒలంపిక్ అసోసియేషన్ బాధ్యులు తోట శ్యామ్, సదానందం, ప్రవీణ్, ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

30 నుంచి కేయూ ఎంఈడీ సెమిస్టర్ పరీక్షలు

కేయూ క్యాంపస్, ఏప్రిల్ 24: కాకతీయ యూనివర్సిటీ రెగ్యులర్ ఎంఈడీ మొదటి సెమిస్టర్ పరీక్షలు ఏప్రిల్ 30 నుంచి నిర్వహిస్తున్నట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ శ్రీ రామోజు నరసింహచారి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ చాడ రాధికారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 30, మే 2, 4, 6వ తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1వరకు పరీక్షలు జరుగుతాయని స్పష్టం చేశారు. రెగ్యులర్, ఇంప్రూమెంట్, ఎక్స్ అభ్యర్థులందరూ పరీక్షలకు హాజరుకావాలని పేర్కొన్నారు. కేయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో పరీక్షల కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇతర వివరాలకు కేయూ వెబ్‌సైట్‌లో చూడాలని కోరారు.



మడికొండలోని జన జాతర సభలో ప్రసంగిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి



వరంగల్‌కు వన్నె తెస్తా..

● అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి ● వరంగల్‌పై సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు
● కాంగ్రెస్ జనజాతర సభకు భారీగా జనం హాజరు

హనుమకొండ, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): అన్ని రంగాల్లో సర్వతోముఖంగా అభివృద్ధి చేయడం ద్వారా వరంగల్‌కు వన్నె తెస్తానని సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. హైదరాబాద్ తరహాలో వరంగల్‌ను అంతర్జాతీయ నగరంగా.. రెండో రాజధానిగా తీర్చిదిద్దుతానని ప్రకటించారు. పదేళ్లుగా అపరిష్కృతంగా ప్రాజెక్టులన్నిటినీ సత్వరం పూర్తిచేస్తానని వాగ్దానం చేశారు. బుధవారం వరంగల్ లోకసభ నియోజకవర్గం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మడికొండలో నిర్వహించిన జనజాతర బహిరంగ సభలో పాల్గొన్న ఆయన వరంగల్‌పై వరాల జల్లు కురిపించారు. వరంగల్ ఒక విశిష్టమైన నగరమని, చారిత్రకంగా సుప్రసిద్ధమన్నారు. వరంగల్ అనగానే దేశానికి తలమానికంగా నిలిచిన పీవీ, ప్రజాకవి కాళోజీ, తెలంగాణ ఉద్యమ పితామహుడు ఆచార్య జయశంకర్, కాకతీయుల రాజులు గుర్తుకు వస్తారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పదకొండు అసెంబ్లీ స్థానాల్లో విజయం కట్టబెట్టడం ద్వారా కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడంలో కీలక భూమిక పోషించిన వరంగల్‌కు ఎంత చేసినా తక్కువేనన్నారు. కాంగ్రెస్‌కు అండగా నిలిచిన వరంగల్ ప్రజలకు తాగునీరు, సాగునీరు అందించేందుకు సీనియర్ నేత కడియం శ్రీహరి అనుభవాన్ని ఉపయోగించుకొని పెండింగ్‌లో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తానని అన్నారు. ఇప్పటికే ఎడ్యుకేషన్ హబ్‌గా ఉన్న వరంగల్‌లో ఐటీ పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తానన్నారు. వరంగల్ నుంచి రామగుండం వరకు భారీ ఇండస్ట్రియల్ కారిడార్‌ను తీసుకువస్తానని కూడా సీఎం హామీ ఇచ్చారు. పత్తి ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న వరంగల్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో టెక్స్‌టైల్ పరిశ్రమల స్థాపనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో వరంగల్ నగరం ఎలాంటి అభివృద్ధికి నోచుకోక మురికి కూపంలా మారిందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఏ చిన్న వర్షం వచ్చినా సముద్రంలా మారుతున్న ఈ నగరంలో ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తానని అన్నారు. నగర ప్రజలను సుదీర్ఘకాలంగా వేదిస్తున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించి, రవాణాపరంగా అభివృద్ధి చేయడానికి హైదరాబాద్ తరహాలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఔటర్‌రింగ్ రోడ్డును అభివృద్ధి చేస్తానన్నారు. కేసీఆర్ అసంబద్ధ పాలన వల్ల వరంగల్‌లో చెత్త సమస్య పెనుభూతంగా మారిందని, దీని శాశ్వత పరిష్కారానికి చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తికి ఒక ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని రేవంత్‌రెడ్డి చెప్పారు. పురపాలన శాఖ తన వద్దే ఉన్నందువల్ల వరంగల్ మౌలిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. గత ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని విమర్శించారు. అభివృద్ధిపరంగా కాకతీయ విశ్వవిద్యాలయం పూర్తిగా వెనుబడి పోయిందని విచారం వ్యక్తం చేశారు. కేయూ పరిపాలనను గాడిలో పెట్టేందుకు త్వరలో కొత్త వీసీని నియమించనున్నట్టు తెలిపారు. విశ్వవిద్యాలయంలో విద్యాప్రమాణాలను పెంచేందుకు అధ్యాపక ఖాళీలను వెంటనే భర్తీ చేయనున్నట్టు ప్రకటించారు. విద్యా శాఖ కూడా ప్రస్తుతం తన దగ్గరే ఉన్నందువల్ల విద్యావేత్తలు, మేధావులతో చర్చి కేయూ అభివృద్ధికి చర్యలు తీసుకుంటానన్నారు. వైద్య రంగంలో కూడా వరంగల్ వెనుబడిందని, ప్రభుత్వ ఆస్పత్రులు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేకపోయానని సీఎం అన్నారు. ఉత్తర తెలంగాణ ప్రాంతానికే మెడికల్ హబ్‌గా వరంగల్‌ను తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.

సీతక్క, సురేఖలను గెలిపించడంవల్ల వారు మంత్రులయ్యారని, అలాగే వరంగల్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను గెలిపిస్తే పార్లమెంట్‌లో రాణిస్తుందని, వరంగల్ సమస్యలను లేవెత్తడం ద్వారా వాటి పరిష్కారానికి కృషి చేస్తుందని సీఎం అన్నారు. బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ అనకొండ అని అభివర్ణించారు. ఆయనను గెలిపిస్తే మరిన్ని భూములు కబ్జాకు గురవుతాయని హెచ్చరించారు. కనిపించిన భూములను కబ్జా చేసి ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లడగడానికి మళ్లీ మీముందుకు వస్తున్న అరూరి రమేష్‌ను బండకేసి కొట్టాలని పిలుపునిచ్చారు. భూములు మింగే రమేష్ కావాలా? ప్రజాసేవే పరమావధిగా భావించే డాక్టర్ కడియం కావ్యా కావాలా? మీరే ఆలోచించుకోండి అన్నారు. వరంగల్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి కడియం కావ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. కడియం శ్రీహరి తనంత తానుగా కాంగ్రెస్‌లోకి రాలేదని, రాజకీయంగా ఆయనకున్న అపార అనుభవం, నిజాయితీ, నిబద్ధతను చూసి, ఆయన ఉంటే పార్టీ గౌరవం పెరుగుతందని భావించి కాంగ్రెస్‌లో చేర్చుకునే ప్రతిపాదన చేశామని అన్నారు.

ఈ సందర్భంగా మోదీ కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఏనుగులు తినేవారు ఒకరైతే.. పీనుగులను తినేవారు మరొకరని, వీరిద్దరు తోడుదొంగలని విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్‌కు బుద్ధి చెప్పినట్టే ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల్లో మోదీకి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సభకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖ, శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ కోదండరాం, వరంగల్ లోక్‌సభ ఇన్‌చార్జి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, గండ్ర సత్యనారాయణ, యశస్వినిరెడ్డి, ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేంనరేందర్‌రెడ్డితో పాటు గ్రంథాలయ సంస్థ రాష్ట్ర చైర్మన్ డాక్టరు రియాజ్, వక్ఫ్‌బోర్డు రాష్ట్ర చైర్మన్ అజ్మతుల్లాహుస్సేనీ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కూచన రవళి, బత్తిని శ్రీనివాస్, ఈవీ శ్రీనివాస్, బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మోజెస్ ఆనంద్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అటు విమర్శలు.. ఇటు వరాలు..

● ఆకట్టుకున్న సీఎం ప్రసంగం
● హర్షధ్వానాలతో ఘన స్వాగతం
● జనజాతరకు భారీగా జనం
● కిటకిటలాడిన సభా ప్రాంగణం
● పోలీసులు భారీ బందోబస్తు

హనుమకొండ, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన ప్రసంగం ద్వారా ఆద్యంతం జనాన్ని ఆకట్టుకున్నారు. అటు మోదీ, కేసీఆర్‌లపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతూనే ఇటు ఓటర్లను ఆకట్టుకునే రీతిలో వరంగల్ సర్వతోముఖాభివృద్ధికి వరాల జల్లులు కురిపించారు. రేవంత్ రెడ్డి ప్రసంగిస్తున్నంత సేపు జనం హర్షధ్వానాలు చేశారు. ముఖ్యంగా బీజేపీ, బీఆర్ఎస్‌లపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నప్పుడు ఉత్సాహంతో కేరింతలు కొట్టారు. రైతుల రుణమాఫీ విషయంలో బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలను రేవేంత్‌రెడ్డి తిప్పికొడుతూ రామప్ప, సమ్మక్క సాలరమ్మ, వేయిస్తంభాలగుడి సాక్షిగా తుఫానులు వచ్చినా, భూమిబద్దలైనా పంద్రాగస్టు లోపల రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి తీరుతా అని ప్రకటించినప్పుడు జనం పెద్ద ఎత్తున చప్పట్లు కొట్టారు. మోదీ మత రాజకీయాలకు పాల్పడుతున్నాడని తీవ్రస్థాయిలో విరుచుకుపడుతూ.. దేవుడు గుడిలో ఉండాలి. భక్తి గుండెల్లో ఉండాలని అన్నప్పుడు కూడా జనం హర్షామోదాలు తెలిపారు. మోదీ, కేసీఆర్‌లకు వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని, ఆ తీర్పు వరంగల్ నుంచే మొదలు కావాలని రేవంత్ రెడ్డి అన్నప్పుడు కూడా ప్రజలు కేరింతలు కొట్టారు.

సీఎం తన ప్రసంగాన్ని ప్రధానంగా అభివృద్ధిపరంగా వరంగల్ వెనుకబడిపోవడంపై కేంద్రీకరించారు. అంతకుముందు మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రస్తావించిన వరంగల్ సమస్యలను ప్రధానంగా ఉటంకించారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వాగ్దానం చేయడం ద్వారా ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. కడియం శ్రీహరిని ఆకాశానికి ఎత్తుకున్నారు. ఆయన కాంగ్రెస్‌లో చేరడాన్ని సమర్థించారు. వరంగల్ లోక్‌సభ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను సభకు పరిచయడం ద్వారా కూడా ఆమె వ్యక్తిత్వంపై ప్రశంసలు కురిపించారు. అంతకుముందు మంత్రులు సీతక్క, సురేఖ ప్రసంగాలు కూడా ఆకట్టుకున్నాయి. సీతక్క ప్రసంగిస్తున్నప్పుడు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. ఎన్నికల ప్రచారసభలో వామపక్ష పార్టీల నేతలను కూడా భాగస్వాములను చేశారు. వారిచేత కూడా మాట్లాడించారు. మడికొండలో జాతీయ రహదారిని అనుకొని ఉన్న స్థలంలో ఏర్పాటు చేసిన ఈ ఎన్నికల ప్రచార సభ జనజాతరకు జనం భారీగా హాజరయ్యారు. వరంగల్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల నుంచి పలువాహనాల్లో ప్రజలు పెద్ద ఎత్తున సభకు తరలివచ్చారు. పార్టీపతాకాలను ధరించిన వాహనాలు సభ వైపు బారులు తీరి వెళ్లడం కనిపించింది.



సభ సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా ఉండేందుకు నాలుగుచోట్ల పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. అయినప్పటికీ సభ ముగియగానే జనాన్ని తీసుకువచ్చిన వాహనాలన్నీ ఒక్కసారి కదలడంతో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. మండుతున్న ఎండలను సైతం లెక్కచేయక తరలివచ్చిన జనానికి ఇబ్బంది కలుగకుండా సభా ప్రాంగణం అంతా టెంట్లు వేశారు. లోపల కూలర్లను ఏర్పాటు చేశారు. సభా వేదికను విశాలంగా ఏర్పాటు చేశారు. వెనుక భారీ డిజిటల్ స్క్రీన్‌ను అమర్చారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల గురించిన సమాచారాన్ని, కాంగ్రెస్ అగ్రనేతల చిత్రాలను దీనిపై ప్రదర్శించారు. సభా వేదికను అందంగా తీర్చిదిద్దారు. సభకు మంత్రులు, శాసనసభ్యులు, రాష్ట్ర, జిల్లా నాయకులందరూ హాజరయ్యారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని సభకు హాజరైన జనానికి మంచినీటిని సరఫరా చేశారు. మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. మధ్యాహ్నం 3 గంటల వరకు సభా ప్రాంగణంలోని కుర్చీలు ఖాళీగా కనిపించినా ఆ తర్వాత పెద్ద ఎత్తున తరలిరావడంతో పూర్తిగా నిండిపోయింది. సభ సాయంత్రం 4గంటలకు ప్రారంభం కావలసి ఉండగా గంట ఆలస్యంగా మొదలైంది. సీఎం రేవంత్ రెడ్డి సభా ప్రాంగణానికి సాయంత్రం 5.17 గంటలకు చేరుకున్నారు. సుమారు 30 నిమిషాలు మాట్లాడారు. సీఎం సభావేదికపై చేరుకొని అటూ ఇటు తిరుగుతూ చేతి ఊపడం ద్వారా ప్రజలకు అభివాదం చేశారు. అభ్యర్థి కడియం కావ్య చేతిని పైకెత్తి ప్రజలకు పరిచయడం చేశారు. ఓ కాంగ్రెస్ వీరాభిమాని తోట పవన్ రక్తంతో చిత్రించిన సీఎం రేవంత్ రెడ్డి ఫోటోను అందచేశారు.





మడికొండలోని జన జాతర సభకు హాజరైన జనం

ఎవరు ఏమన్నారంటే..

హనుమకొండ సిటీ, ఏప్రిల్ 24 : వరంగల్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని మడికొండ శివారులో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పాల్గొన్న జాన జాతరసభలో మంత్రులు, ఎమ్మెల్యేలు బీఆర్ఎస్, బీజేపీపై విమర్శనాస్త్రాలు సంధించారు. పదేళ్లలో దొంగల పాలన, దోపిడీ పాలన జరిగిందని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్ యువతకు ఉద్యోగాల పేరిట ఆశలు కల్పించి వంచించాయని ధ్వజమెత్తారు. లోక్‌సభ ఎన్నికల్లో కూడా బీజేపీ, బీఆర్ఎస్ అంతర్గత ఒప్పందాలతోనే బరిలోకి దిగాయన్నారు. మరోసారి రెండు పార్టీలు బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. మోదీ మళ్లీ ప్రధానమంత్రి అయితే దేశానికే ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షత వహించిన సభలో మంత్రులు, ఎమ్మెల్యేలు ఇతర కాంగ్రెస్ నేతల ప్రసంగాలు వారి మాటల్లోనే..

మోదీ మళ్లీ వస్తే శవాలపై జీఎస్టీ విధిస్తాడు..

మంత్రి సీతక్క



బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే మోదీ శవాలపై కూడా జీఎస్టీ విధిస్తారు. జీఎస్టీ పేరుతో సామాన్యులపై భారం మోపాడు. దోచిన ధనాన్ని అంతా తన స్నేహితులైన కార్పొరేట్ బడా బాబులకు దోచి పెడుతున్నాడు. రిజర్వేషన్లు రద్దు చేస్తా అని బాహాటంగానే చెబుతున్నాడు. కాంగ్రెస్ హయాంలో రూ.500 ఉన్న గ్యాస్ ధర రూ.1200లకు బీజేపీ పెంచింది. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ దోపిడీ ప్రభుత్వాలే. కేంద్రంలో ఈ సారి కాంగ్రెస్ ప్రభుత్వం రానుంది.

వారిని ఊచలు లెక్కపెట్టించాలి

మంత్రి కొండా సురేఖ



మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు అరూరి రమేశ్, గండ్ర వెంకటరమణారెడ్డి, చల్లా ధర్మారెడ్డి ప్రజా సొమ్మును దోచుకుతిన్నారు. వరంగల్ నగరంలో ఎక్కడచూసినా వీరి అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. రైతుల భూములను లాగేసుకున్నారు. వీరి అవినీతిని వెలికితీసి ఊచలు లెక్క పెట్టించాలి. వరంగల్ తూర్పులో 60వేల నిరుపేద ముస్లింలున్నారు. వీరిని ఆదుకోవాలి, ఇళ్లు నిర్మించి ఇవ్వాలి, అదే విధంగా యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులు మంజూరు చేయాలి. లోక్‌సభ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపిస్తాం.

బీఆర్ఎస్ నామరూపాలు ఉండవు

మంత్రి శ్రీధర్‌బాబు



ఐదేళ్ల కాలంలో బీఆర్ఎస్ నామరూపాలు కూడా రాష్ట్రంలో ఉండవు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఓడించినా ఇంకా ఆ పార్టీకి బుద్ధి రాలేదు. మాజీ మంత్రి హరీశ్‌రావు సవాళ్లు విసురుతున్నారు. నాలుగేళ్ల పాలనలోనే ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం గ్యారంటీల అమలు జరిగింది. బీజేపీ యువతను మరోసారి మోసం చేసేందుకు ప్రయత్నిస్తోంది. మోదీ ప్రజా విశ్వాసాన్ని కోల్పోయాడు.

వరంగల్ జిల్లా విభజనను వ్యతిరేకించా..

ఎమ్మెల్యే కడియం శ్రీహరి



వరంగల్ జిల్లాను కేసీఆర్ ఆరు ముక్కలుగా చేశారు. ఆ సమయంలోనే నేను వ్యతిరేకించా. సీఎంగా ఉన్న కేసీఆర్ నా మాటను పట్టించుకోలేదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హయాంలో వరంగల్ నగరం హైదరాబాద్ తరువాత అభివృద్ధిలో దూసుకుపోతుందనే సంపూర్ణ విశ్వాసం ఉంది. యువతకు రేవంత్‌రెడ్డి స్ఫూర్తి.

కేసీఆర్‌కు ఇంకా బుద్ధి రాలేదు..

ఎమ్మెల్సీ కోదండరామ్



అధికారం పోయినా ఇంకా కేసీఆర్‌కు బుద్ధి రాలేదు. తెలంగాణ నా వల్లే వచ్చిందంటూ ఇప్పటికీ మాట్లాడుతున్నాడు. ఎందరో పోరాటవీరుల త్యాగాలు, ఆత్మ బలిదానాల వల్లే తెలంగాణ వచ్చింది. మోదీ, కేసీఆర్ ఆలోచనలు ప్రజలను దోచుకుతినడమే. మోదీ మరోసారి అధికారంలోకి వస్తే దేశానికే ప్రమాదకరం. నియంతృత్వం మరింతగా పెట్రేగిపోతుంది.

అసెంబ్లీలో చెల్లని రూపాయి ఇప్పుడు చెల్లుతుందా?

వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు



మాజీ ఎమ్మెల్యే, బీజేపీ వరంగల్ లోక్‌సభ అభ్యర్థి అరూరి రమేశ్ చెల్లని రూపాయి. అసెంబ్లీలో ఓడిన రమేశ్‌ను బీజేపీ చేరదీసి కడిగి ప్రజల ముందు తీసుకొచ్చింది. కానీ అసెంబ్లీ ఎన్నికల్లో చెల్లని రూపాయి లోక్‌సభ ఎన్నికల్లో చెల్లుతుందా?.

నగరాన్ని సీఎం దత్తత తీసుకోవాలి

పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



వరంగల్ నగరాన్ని బీఆర్ఎస్ పాలకులు అందిన కాడికి దోచుకతిన్నారు. నాలాలను కూడా వదలకుండా ఆక్రమించారు. సెంట్రల్ జైలును కూడా తొలగించారు. చారిత్రక నగరాన్ని ముక్కలు చేశారు. నగరాభివృద్ధి కుంటుపడింది. మాస్టర్‌ప్లాన్ లేదు. అండర్ గ్రౌండ్ లేదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నగరాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలి. నాలుగు నెలల కాలంలోనే సీఎం రేవంత్‌రెడ్డి ముంపు సమస్య శాశ్వత పరిష్కారం కోసం రూ.100 కోట్లు మంజూరు చేశారు. నాలా పనులతో పాటు కాళోజీ కళాక్షేత్రం, భద్రకాళి మాఢ వీధుల నిర్మాణం పనులు చకచకా సాగుతున్నాయి.

వరంగల్ అభివృద్ధి కోసం గళమెత్తుతా..

కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య



ఎంపీగా తనను గెలిపిస్తే వరంగల్ నగరాభివృద్ధి కోసం పార్లమెంట్‌లో గళమెత్తుతా. ఇండస్ట్రియల్ కారిడార్, కోచ్ ఫ్యాక్టరీ, ఐటీ, ఎడ్యుకేషన్ హబ్ తదితర అభివృద్ధి కోసం పోరాడుతా.


నామినేషన్ కౌంటర్

ఆరో రోజు (24-4-2024)

దాఖలైన మొత్తం నామినేషన్లు

వరంగల్	మహ-బాద్
40	31

వరంగల్ (ఎస్సీ) :	కడియం కావ్య (కాంగ్రెస్), అరూరి రమేశ్ (బీజేపీ), మారపల్లి సుధీర్‌కుమార్ (2సెట్లు బీఆర్ఎస్) స్వతంత్రులు : చిలువేరు ప్రతాప్, కొయ్యాడ నరేశ్, పి.అచ్యూత్, తాటికాయల సతీష్, బొల్లం విజయ్‌కుమార్
మహబూబాబాద్(ఎస్టీ) :	పోరిక బలరాం నాయక్ (కాంగ్రెస్), గుగులోత్ శేఖర్‌నాయక్ (2 సెట్లు- బీఎస్పీ), బానోత్ లింగన్న (బ్లూ ఇండియా పార్టీ), స్వతంత్రులు : పాయం సింగరాజు, సోయం కన్నరాజు, జరుపుల లింగ్యా, జాటోత్ చక్రవర్తి, సుడే వెంకటేశ్వర్లు(2సెట్లు), మైపతి అరుణ్ కుమార్, బానోత్ లింగ్యా నాయక్



నేటితో ఆఖరు..

● నామినేషన్ల దాఖలుకు ముగియనున్న గడువు
● రేపటి నుంచి పరిశీలన ● ఇప్పటి వరకు 52 నామినేషన్ల దాఖలు



వరంగల్ కలెక్టరేట్‌లో వరంగల్ లోక్‌సభ రిటర్నింగ్ అధికారి ప్రావీణ్యకు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న బీజేపీ అభ్యర్థి అరూరి రమేశ్, కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య, స్వతంత్ర అభ్యర్థి బొల్లం విజయ్‌కుమార్

వరంగల్ కలెక్టరేట్ / మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 24: లోక్‌సభ ఎన్నికల నామినేషన్ల దాఖలు పర్వం గురువారంతో ముగియనుంది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన ఈ నెల 18న ప్రారంభమైన ఈ ప్రక్రియ గురువారం ముగియనుంది. ఈ క్రమంలో ఇప్పటికే ప్రధాన పార్టీలతో పాటు ఇతర పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులు తమ నామపత్రాలను రిటర్నింగ్ అధికారులకు అందజేశారు. సెలవు రోజులు మినహా బుధవారం వరకు ఆరురోజుల్లో వరంగల్ పార్లమెంట్ స్థానానికి మొత్తం 45మంది అభ్యర్థులు 52సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో 20మంది అభ్యర్థులు 31సెట్ల నామినేషన్లను అందజేశారు. ఇక గురువారం ఈ ప్రక్రియ ముగియనుండటంతో 26, 27, 28 తేదీల్లో పరిశీలన ప్రక్రియ ఉంటుంది. అనంతరం 29న నామినేషన్ల ఉపసంహరణ జరగనుండగా ఆ తర్వాత గుర్తుల కేటాయింపు జరుగుతుంది. ఈ ప్రక్రియలో ఆరోరోజైన బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వరంగల్, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాలకు మొత్తం 33నామినేషన్లు దాఖలయ్యాయి.



మహబూబాబాద్‌లో రిటర్నింగ్ అధికారి అద్వైత్‌కుమార్‌సింగ్‌కు నామినేషన్ అందజేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి బలరాంనాయక్, స్వతంత్ర అభ్యర్థి సింగరాజు

ఆరో రోజు ఇలా...

వరంగల్‌కు బుధవారం 21నామినేషన్లు రాగా.. వరంగల్ కలెక్టరేట్‌లో రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ప్రావీణ్య నామినేషన్ పత్రాలను స్వీకరించారు. బీజేపీ నుంచి అరూరి రమేశ్, కొండేటి శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ తరఫున కడియం కావ్య, బీఎస్పీ అభ్యర్థిగా కల్పన, ధర్మ సమాజ్ పార్టీ నుంచి మేకల సుమన్, స్వతంత్ర అభ్యర్థులుగా చిలువేరు ప్రతాప్ రెండు సెట్లు, కొయ్యడ నరేశ్, పి.అచ్యుత్, తాటికాయల సతీష్, బొల్లం విజయ్‌కుమార్, గాదెపాక అనిల్‌కుమార్, మంద నరేశ్, బొచ్చు రాజు, చిలుముల్ల సుజాత, జన్ను ప్రమీల, బుంగ జ్యోతిరమణ, పుట్ట వినోద్‌కుమార్, పెండ్యాల దేవరాజ్ నామినేషన్ పత్రాలను సమర్పించారు. బీఆర్ఎస్ అభ్యర్థి మారపల్లి సుధీర్‌కుమార్ తరుపున నయీముద్దీన్ ఒక సెట్, ఇండ్ల నాగేశ్వరరావు మరో సెట్ నామినేషన్ దాఖలు చేశారు.

మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి 12 నామినేషన్లు రాగా.. మహబూబాబాద్ కలెక్టరేట్‌లో రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ నామినేషన్ పత్రాలను స్వీకరించారు. స్వతంత్ర అభ్యర్థులుగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాకకు చెందిన పాయం సింగరాజు, పాల్వంచ మండలం గంగదేవి కుంటకు చెందిన సోయం కన్నరాజు, వరంగల్ జిల్లా ఖానాపురం మండలం చిలుకమ్మ నగర్ తండాకు చెందిన జరుపుల లింగ్యా, బీఎస్పీ నుంచి మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం చింతతండాకు చెందిన గుగులోతు శేఖర్‌నాయక్ రెండు సెట్లు నామినేషన్లు వేశారు. స్వతంత్ర అభ్యర్థిగా జిల్లాలోని కురవి మండలం తాట్యాతండాకు చెందిన జాటోతు చక్రవర్తి, గోండువాన దండకారణ్య పార్టీ నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం విపసింగారానికి చెందిన సుడే వెంకటేశ్వర్లు (రెండుసెట్‌లు), బ్లూ ఇండియా పార్టీ నుంచి మరిపెడ మండలం లావ్యతండాకు చెందిన బానోత్ లింగన్న నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్, స్వతంత్ర అభ్యర్థులు మైపతి అరుణ్‌కుమార్, బానోత్ లింగ్యానాయక్ రెండోసెట్ నామినేషన్ వేశారు.

ఇంటర్ ఫలితాల్లో ఏబీవీ ప్రభంజనం



ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు

జనగామ కల్చరల్, ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని ఏబీవీ జూనియర్ కళాశాల ప్రభంజనం సృష్టించింది. బుధవారం విడుదలైన ఫలితాల్లో ఎంపీసీ ప్రథమ సంవత్సరం విభాగంలో సుమయ్య సమ్రీన్ 468/470 మార్కులతో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం, జోయ అంజుమ్ 467/470 మార్కులతో రాష్ట్ర స్థాయిలో రెండో స్థానం, మూల శరణ్య, ఇట్టబోయిన అనూష 466/470 మార్కులతో మూడో స్థానంలో నిలవగా చిన్నం అర్చన, గాదరి వైష్ణవి 465/470 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో, నకినాల సంజన, బోయిని అశ్విని 436/440, సామియా ఫిరదౌసి 435/440 మార్కులు సాధించారు.

ఏ అండ్ టీ లో ఇండ్ల మహేందర్ 490/500, ఎంఎల్‌టీ విభాగంలో గాజుల బద్రినాథ్ 477/500, ఎంపీహెచ్‌డబ్ల్యూలో గుబ్బ పూజిత 444/500 మార్కులు సాధించారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో నీల చందన 985/1000, బైపీసీ విభాగంలో, చెన్నోజు దేవిశ్రీ 986/1000, ఒకేషనల్ సెకండీయర్ లో దాసరి శ్రావణి 969/1000 మార్కులు సాధించారు. కాగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యంతో పాటు అధ్యాపకులు అభినందించారు.

ఆరు గ్యారంటీలే కావ్యను గెలిపిస్తాయి



మహిళా కార్యకర్తలతో కలిసి మాట్లాడుతున్న టీపీసీసీ నేత సింగపురం ఇందిర

స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 24: కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఆరు గ్యారంటీలే వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యను గెలిపిస్తాయని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర తెలిపారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని మహిళ కార్యకర్తలతో కలిసి ఆమె మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీ పాలన రుచిని ప్రజలకు చూపించామని తెలిపారు. అనంతరం కార్యకర్తలతో కలిసి ఇందిర రేవత్ సభకు వెళ్లారు.

కడియం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు



కాంగ్రెస్‌లో చేరిన మల్యాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు

చిలుపూర్, ఏప్రిల్ 24 : మల్యాపూర్‌కు చెందిన 50మంది బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల ఎన్నికల సమన్వయకర్త పోలేపల్లి రంజిత్‌రెడ్డి నేతృత్వంలో హన్మకొండలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వారిలో నామాల రాజేశ్వరి -మల్లేష్, గుర్రాల వెంకట్‌రెడ్డి, ఊరడి సతీష్, శివరాత్రి రవి, పసుల వెంకటేశ్, పెనుకుల రాజు, అన్నం రాజు, నాచు రాజు, బోగి శంకర్ లింగం, ఊరడి రాజు, రమేష్, పెండెం రాజ్‌కుమార్, చొప్పరి హరీష్, నామోజు అశోక్, కెంగర్ల అరుణ్, అరుణ్, పాషా ఉన్నారు.



స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి సీఎం సభకు వెళుతున్న నాయకులు



పల్లగుట్ట నుంచి సీఎం సభకు వెళుతున్న కాంగ్రెస్ నాయకులు

సీఎం సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 24: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యకు మద్దతుగా బుధవారం మండికొండలో ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. మండలంలోని తానేదార్‌పల్లి గ్రామం నుంచి పార్టీ రైతు విభాగం రాష్ట్ర నాయకులు మంతెన ఇంద్రసేనా రెడ్డి ఆధ్వర్యంలో సభకు వెళ్లారు. మీదికొండ గ్రామం నుంచి పార్టీ బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జి ఆధ్వర్యంలో, సముద్రాల గ్రామం నుంచి ఇనుగాల వెంకటేశ్వర్ రెడ్డి, ఛాగల్ నుంచి పోగుల సారంగపాణి, పాంనూర్ నుంచి కోతి రాములు, తాటికొండ నుంచి రాపోలు మధుసూధన్ రెడ్డి, ఎడమ కట్టమల్లు, నమిలిగొండ నుంచి ఎంపీటీసీ పురమాని రజాక్‌యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు, ప్రజలు సీఎం సభకు తరలివెళ్లారు.

కార్యక్రమంలో నాయకులు జెలిదె వెంకన్న, నరేందర్ రెడ్డి, బూర్ల శంకర్, జూలకుంట్ల శిరీష్ రెడ్డి కాసాని బొందయ్య, నీల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపల్లి: మడికొండలో సిఎం రేవంత్ రెడ్డి పాల్గొనే బహిరంగ సభకు మండలం నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్లారు. వారిలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, కోళ్ల రవిగౌడ్, జడ్పీటీసీ బొల్లం అజయ్‌మణికంఠ, ఎంపీపీ మేకల వరలక్ష్మినరేందర్, మహేందర్ రెడ్డి, ఇబ్రహీం పాష, పేర్ని ఉషరవి, రంగోజు ఈశ్వరయ్య, కొంరెల్లి, గాదె రమేష్, పేర్ని ఉషరవి, రాజ్‌కుమార్, అబ్బాస్, షబ్బీర్ మియా, కృష్ణ ఉన్నారు.

చిలుపూర్: మడికొండలో నిర్వహిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభకు పల్లగుట్ట క్లస్టర్ నుంచి పెద్దసంఖ్యలో నాయకులు, కార్యకర్తలను తరలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల ఎన్నికల సమన్వయకర్త పొట్లపల్లి శ్రీధర్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రతీఒక్కరూ అండగా నిలవాలని, కడియం కావ్యకు భారీ మెజారిటీని అందించాలని కోరారు.

అదేవిధంగా మల్యాపూర్, చిన్నపెండ్యాల, నష్కల్, చిలుపూర్, రాజవరం, వెంకటాద్రిపేట తదితర గ్రామాల నుంచి ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత -బాలరాజు, పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ చిర్ర నాగరాజు, మాజీ ఎంపీపీ వంగాల జగన్మోహన్ రెడ్డి, పోలేపల్లి రంజిత్‌రెడ్డి, మామిడాల లింగారెడ్డి, ఏదునూరి రవిందర్, ఎంపీటీసీ ఎన్నకూస కుమార్, రంగు రమేష్, మారబోయిన ఎల్లయ్య నేతృత్వంలో పార్టీ శ్రేణులను సభకు తరలించారు. ఈ కార్యక్రమాల్లో రత్నాకర్ రెడ్డి, పేరాల సుధాకర్, కర్ణకంటి స్వప్న వెంకటేశ్, తాళ్లపల్లి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అవకాశమిస్తే.. అభివృద్ధి చేస్తా

భువనగిరి సీపీఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్



లింగంపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న సీపీఎం అభ్యర్థి జహంగీర్

బచ్చన్నపేట, ఏప్రిల్ 24: తనకు అవకాశం ఇస్తే భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని సీపీఎం ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్ అన్నారు. బుధవారం ఆయన పోచన్నపేట, బచ్చన్నపేట, గోపాల్‌నగర్, కొడవటూరు, కేశిరెడ్డిపల్లి, లింగంపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తనకు అవకాశం ఇస్తే నిత్యం ప్రజల సమస్యలు పరిష్కరించటంపైనే దృష్టిసారిస్తానన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులకు ప్రజా సమస్యలపై అవగాహన లేదన్నారు. ఈ ప్రాంత రైతులకు పంటనష్టపోతే ఇప్పటి వరకు పరిహారం అందలేదన్నారు. పేదలకు ఇండ్లు లేవని, పంటలకు గిట్టుబాటు ధరలేదని, మార్కెట్లో రైతులను దళారీలు దోచుకుంటున్నా, అరికట్టడంలో ప్రభుత్వం విఫలమవుతోందని అన్నారు. సమస్యల పరిష్కారంకోసం తనకు అవకాశం కల్పించాలన్నారు. నాయకులు సుంచు విజేందర్, బెల్లంకొండ వెంకటేశ్, అశోక్, రాజు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

నర్మెట: సీపీఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ బుధవారం నర్మెట మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తున్న సీపీఎం నాయకులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సమస్యలకు పరిష్కారం చూపకుండా ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని విమర్శించారు. మోదీ కేవలం కార్పోరేట్ వ్యవస్థకు కొమ్ము కాస్తున్నారని అన్నారు. సీపీఎం అభ్యర్థికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు ప్రసాద్, జిల్లా నాయకులు అహల్య, వెంకటేష్, విజేందర్, ధర్మబిక్షం, ప్రజ్ఞాపురం నర్సింహులు, మండల నాయకులు గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి అధికారులు సహకరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత

చిలుపూర్, ఏప్రిల్ 24 : గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు, వివిధ శాఖల అధికారులు సహకరించాలని ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత -బాలరాజు అన్నారు. బుధవారం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంపీడీవో బర్మావత్ శంకర్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు శాఖలకు చెందిన అధికారులు వారివారి ప్రగతి నివేదికలను సభ్యుల సమక్షంలో చదివి వినిపించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ, గడిచిన నాలుగేళ్ళ కాలంలో గ్రామాల్లో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. కనీస సౌకర్యాలను కల్పించే విషయంలో అధికారులు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని వారికి సూచించారు. అంతకుముందు సమావేశానికి హాజరైన వెంకటాద్రిపేట ఎంపీటీసీ ఎన్నకూస కుమార్ మాట్లాడుతూ, గడిచిన నాలుగున్నరేళ్ళ కాలంలో మంజూరైన నిధులు, చేపట్టిన పనుల వివరాలను రాతపూర్వకంగా వెల్లడించాలని ఎంపీడీవోను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పోరేషన్ ఈడీ, మండల ప్రత్యేక అధికారి విక్రమ్, ఎంపీవో శ్రీపాద మధుసూధన్, వైస్ ఎంపీపీ భూక్య సరిత, ఎంపీటీసీ సాదం నర్సింహులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దూలమ్మ, పీఆర్ ఏఈ నరేష్‌కుమార్, మండల పశు వైద్యాధికారి డాక్టర్ అనేష్, ఆర్ఐ కలువల శ్రీనివాస్, ఏఈవో గుగులోత్ వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ దృక్పథం అభినందనీయం

జిల్లా విద్యాశాఖాధికారి రాము

జనగామ కల్చరల్, ఏప్రిల్ 24: టీపీటీఎఫ్ సామాజిక దృక్పథం అభినందనీయమని జిల్లా విద్యాధికారి కె.రాము అన్నారు. టెట్-2024 రాసే అభ్యర్థులకు టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ తరగతులను బుధవారం ఆయన ప్రారంభించారు. స్థానిక ఏకశిలా పబ్లిక్ స్కూల్‌లో టెట్-2024 ఉచిత శిక్షణ శిబిరం ప్రారంభ సమావేశానికి సంఘం జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మయ్య అధ్యక్షత వహించగా డీఈఓ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. టీపీటీఎఫ్ విద్యారంగ సమస్యలు, సామాజిక సమస్యలపై పోరాడుతూనే సామాజిక సేవా కార్యక్రమాలు కూడా చేపట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ పూర్వ అధ్యక్షులు ఎ.నరసింహారెడ్డి, టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్, ఏకశిల విద్యాసంస్థల అధినేత సీహెచ్.ఉపేందర్‌రెడ్డి, నల్లనాగుల రాజు, యాదగిరి, వజ్రయ్య, అంకుశవలి, కె.సునంద, సత్యనారాయణరెడ్డి, వెంకన్న, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

టీవీ దొంగిలించిన వ్యక్తి అరెస్టు

జనగామ కల్చరల్, ఏప్రిల్ 24: జిల్లా ఆసుపత్రిలో టీవీ దొంగిలించిన వ్యక్తిని పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. అదే ఆస్పత్రిలో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్న గండి అఖిల్ అనే వ్యక్తి ఈ దొంగతనానికి పాల్పడ్డాడు. పోలీసుల విచారణలో నేరం ఒప్పుకోవడంతో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రఘుపతిరెడ్డి తెలిపారు.

అనుమానాస్పద మృతిపై కేసు

లింగాలఘణపురం, ఏప్రిల్24: మండలంలోని పటేల్ గూడెం శివారులో ఈనెల 23న అనుమానాస్పదంగా మృతి చెందిన జక్కుల సంపత్ ఘటనపై బుధవారం కేసున మోదు చేసినట్లు స్థానిక ఎస్సై చింత రాజు తెలిపారు. మృతుని తండ్రి యాదగిరి ఫిర్యాదు మేరకు బోడ విక్రమ్ అనే యువకుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అయితే పోస్టుమార్టం రిపోర్టు వివరాలు వచ్చిన తర్వాతే వాస్తవాలు తెలుస్తాయని అన్నారు.

26న వాహనాల బహిరంగ వేలం

పాలకుర్తి, ఏప్రిల్ 24 : వివిధ కేసుల్లో పట్టుబడిన మోటార్ సైకిళ్లను ఈ నెల 26న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు పాలకుర్తి ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ సంతోష్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ వివిధ రకాల కేసుల్లో పట్టబడిన నాలుగు మోటార్ సైకిళ్లను సీజ్ చేయగా వాటిని ఈ నెల 26న పాలకుర్తిలోని ఎక్సైజ్ స్టేషన్‌లో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు వేలంలో పాల్గొనాలని కోరారు.

మండల సభ వాయిదా

బచ్చన్నపేట, ఏప్రిల్ 24: కోరంకు సరిపడా సభ్యులు హాజరుకాకపోవటంతో మండల సభ వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు తెలిపారు. బుధవారం జరగాల్సిన సర్వసభ్య సమావేశానికి ఎంపీపీతో పాటు ఎంపీటీసీ అల్వాల రాధ మాత్రమే హాజరయ్యారు. దీంతో సభ వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ ప్రకటించారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

రఘునాథపల్లి, ఏప్రిల్ 24: మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 26న (శుక్రవారం) ఉదయం 11 గంటలకు మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జరుగుతుందని ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాసులు తెలిపారు. సమావేశానికి ప్రజాప్రతినిధులతో పాటు ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

ఫెయిలయ్యామని..

ప్రాణం తీసుకున్నారు

(7వ పేజీ తరువాయి)

చిప్ప గణేష్, స్వాతి దంపతుల కుమార్తె భార్గవి (17) వరంగల్‌లోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపీసీ చదివింది. బుధవారం ఫలితాలు ప్రకటించగా.. ఫెయిల్‌కావడంతో మనస్తాపానికి గురైన భార్గవి ఇంట్లో ఎవరు లేని సమయంలో సీలింగ్ ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆ తర్వాత బయట నుంచి ఇంటికి వచ్చిన తల్లి స్వాతి ఫ్యానుకు వేలాడుతున్న కుమార్తెను చూసి కేకలు వేయడంతో చుట్టుపక్కల వారువచ్చి కిందకు దించారు. అప్పటికే భార్గవి మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. భార్గవి తల్లి స్వాతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నామని సీఐ ఉపేందర్‌రావు తెలిపారు. ఇక మహబూబాబాద్ మండలం రెడ్యాలకు చెందిన నేతి యాకయ్య, యాకమ్మ దంపతులకు ఇద్దరు కుమార్తెలు. చిన్న కుమార్తె అశ్విని (17) మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్‌లో సీఈసీ ప్రథమ సంవత్సర పూర్తిచేసింది. బుధవారం ప్రకటించిన ఫలితాల్లో కామర్స్ సబ్జెక్టులో ఫెయిల్ కావడంతో మనస్తాపానికి గురైన అశ్విని తమ సొంత వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. అయితే కూతురు బయటకు వెళ్లిందనుకున్న తల్లిదండ్రులు సాయంత్రం వరకు ఇంటికి రాకపోవడంతో స్నేహితుల ఇళ్ల వద్ద ఆరా తీశారు. ఈ క్రమంలో అశ్విని పొలం వద్దకు వెళ్తున్నాని తమతో చెప్పిందని ఆమె స్నేహితులు చెప్పడంతో అక్కడికి వెళ్లి వెతకగా వ్యవసాయ బావిలో విగతజీవిగా కన్పించింది. దీంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. అయితే ఈ ఘటనపై తమకు ఫిర్యాదు అందలేదని మానుకోట రూరల్ ఎస్ఐ దీపికారెడ్డి తెలిపారు.

పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన సీపీ



సీపీ అంబర్ కిషోర్ ఝూకు మొక్క అందజేస్తున్న ఎస్ఐ నరేష్

రఘునాథపల్లి, ఏప్రిల్ 24: రఘునాథపల్లి పోలీస్ స్టేషన్‌ను వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝూ బుధవారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా సీపీకి ఎస్ఐ నరేష్ పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సీపీ మాట్లాడుతూ లోకసభ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలకు భంగం కలుగ కుండా ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేటట్లు పోలీసులు వ్యవహరించాల్సిన తీరుపై పలు సూచనలు చేశారు.

ఆర్డీవో కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్

జనగామ కల్చరల్, ఏప్రిల్ 24: పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఎన్నికల నిర్వహణ తీరును స్వయంగా పరిశీలించేందుకు భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని జనగామ ఆర్డీవో కార్యాలయాన్ని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సందర్శించారు. భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ కొరకు ఏర్పాటు చేసే ఫెసిలిటేషన్ కేంద్రాలను అడిగి తెలుసుకున్నారు. ఎలక్షన్ మెటీరియల్ నిర్వహణ పరిశీలించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో కొమురయ్య తదితరులు ఉన్నారు.

ఇంటర్ ఫలితాల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, ఏప్రిల్ 24: ఇంటర్మీడియేట్ ప్రథమ, ద్వితీయ ఫలితాల్లో స్టేషన్ ఘన్‌పూర్ సంక్షేమ గురుకుల కళాశాల, మోడల్ స్కూల్, కేజీబీవీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారు. స్టేషన్ ఘన్‌పూర్ సంక్షేమ గురుకుల కళాశాలకు చెందిన విద్యార్థులు ఇంటర్ ద్వితీయలో మొత్తం 54 మంది పరీక్షలు రాయగా 26 మంది అనగా 48 శాతంఉత్తీర్ణులయ్యారు. 28 మంది ఉత్తీర్ణులు కాలేదు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో మొత్తం 61 మంది పరీక్షలకు హాజరు కాగా 19 మంది అనగా 35 శాతం ఉత్తీర్ణులు కాగా 42 మంది ఫెయిలయ్యారని ప్రిన్సిపాల్ కాళహస్తి తెలిపారు. గతంలో పోల్చుకుంటే ఫలితాలు సగం దాక తగ్గిపోవడం గమనార్హం.

స్టేషన్ ఘన్‌పూర్ ప్రభుత్వ మోడల్ స్కూల్ నుంచి ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 92 మంది విద్యార్థులు హాజరు కాగా వీరిలో 57 మంది అనగా 61 శాతం ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ శ్రీకాంత్ తెలిపారు. గతంతో పోల్చుకుంటే 19 శాతం ఫలితాలు పెరిగాయి. వీరిలో ఎంపీసీలో ఎం.సాయిచరణ్ 958 మార్కులు, బైపీసీలో కె.హర్షణ 979 మార్కులు సాధించి స్కూల్ టాపర్లు నిలిచారని చెప్పారు. కాగా ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలకు 60 మంది హాజరు కాగా వీరిలో 31 మంది పాసయ్యారని పేర్కొన్నారు. గతం కంటే ఇది 11 శాతం ఎక్కువ.

స్టేషన్ ఘన్‌పూర్ గోలి రామలింగం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ నుంచి మొత్తం 378 మంది హాజరు కాగా వీరిలో 133 మంది అనగా 35 శాతం మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. గతం కంటే ఇది 6 శాతం ఎక్కువ. ప్రథమ సంవత్సరం నుంచి 283 మందికి 62 మంది అంటే 21 శాతం పాసయ్యారని ప్రిన్సిపాల్ రాజిరెడ్డి చెప్పారు.

స్టేషన్ ఘన్‌పూర్ కేజీబీవీ నుంచి ఇంటర్ ద్వితీయలో మొత్తం 36 మందికి 27 మంది 75 శాతం ఉత్తీర్ణులయ్యారు. ప్రథమ సంవత్సరంలో 56 మందికి 39 మంది అనగా 69.6 శాతం ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ రేణుక తెలిపారు. ఇంటర్ సీఈసీ ద్వితీయలో ఏ ఐశ్వర్య 721 మార్కులు, ఎంపీహెచ్‌డబ్ల్యూలో జి.గీతిక 973 మార్కులు సాధించారు. ఇంటర్ సీఈసీ ప్రథమలో జె.శాలిని 467 మార్కులు, ఎంపీహెచ్‌డబ్ల్యూలో జి.అంజలి, సాయిశ్రీ, అక్షయ 467 మార్కులు పొందారు.

జఫర్‌గడ్: ఇంటర్ ఫలితాల్లో బాలికలు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. మండలంలో తెలంగాణ ఆదర్శ కళాశాల బాలికలు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ మార్కులతో మండల టాపర్‌లుగా నిలిచారు. సెకండియర్ ఎంపీసీ విభాగంలో ఆదర్శ విద్యార్థిని చిలువేరు అనూష వెయ్యి మార్కులకు గాను 968 మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారు. సీఈసీలో మామిండ్ల కల్పన 936 మార్కులు సాధించింది. ప్రథమ సంవత్సరంలో 68 శాతం, ద్వితీయంలో 82 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ దేవులపల్లి శ్రీకాంత్ తెలిపారు. అలాగే తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రథమంలో 68 శాతం, ద్వితీయంలో 96 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ డాక్టర్ సమత తెలిపారు.

పాలకుర్తి: మండలంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల విద్యార్థులు ప్రథమ సంవత్సరం ఫలితాల్లో పి. జ్ఞానేశ్వరీ 470 మార్కులకు గాను 466 (ఎంపీసీ) సాధించగా, పి.శృతి 440 మార్కులకు గాను 437 (బీపీసీ) మార్కులు సాధించి ప్రతిభ కనబరిచింది. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎస్. కార్తిక 1000 మార్కులకు గాను 967 (బీపీసీ) మార్కులు, కే. అక్షిత 964 (ఎంపీసీ) సాధించారు. అదే విధంగా కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల కళాశాల విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరంలో పి. లక్ష్మీప్రసన్న 440 మార్కులకు గాను 408 (బీపీసీ) మార్కులు, ఈ. శృతి 440 మార్కులకు గాను 403 (బీపీసీ) మార్కులు, ఆర్. అంజలి 470 మార్కులకు గాను 458 (ఎంపీసీ) మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో జి. స్పందన 1000 మార్కులకు గాను 936 (బీపీసీ), ఎల్ మౌనిక 911 (బీపీసీ), ఎం. సౌగాంధిక 946 (ఎంపీసీ) మార్కులు సాధించారు. అదే విధంగా గూడూరు గిరిజన బాలికల గురుకుల కళాశాల విద్యార్థులు డి. నిఖిత 1000 మార్కులకు గాను 910 (ఎంపీసీ) జి. జయంతి 902 మార్కులు (ఎంపీసీ) శిరీష 944 మార్కులు (బీపీసీ) స్వాతి 943 (బీపీసీ) ఎల్. మహేశ్వరీ 942 మార్కులు (బీపీసీ) సాధించారు.

లింగాలఘణపురం: మండలంలోని మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో విజయబేరిని మోగించారు. మొత్తం 46 మంది విద్యార్థులకు గాను 34 మంది విద్యార్థులు(74శాతం)పాసైనట్లు ప్రిన్సిపల్ పుష్పకుమారి తెలిపారు. సెకండ్ ఇయర్‌లో నోముల కార్తీక్(ఎంపీసీ)- 936/1000, బండారి కల్యాణి (బైపీసీ) -966/1000, దామెర రాజశ్రీ (సీఈసీ)-926/1000, ఫస్ట్ ఇయర్‌లో గవ్వల మనీషా(ఎంపీసీ)-445/470, సలేంద్రి సాత్విక(బైపీసీ)- 431/440, బోయిని మధుప్రియ(సీఈసీ)-478/500 మార్కులు సాధించారు.

దేవరుప్పుల: దేవరుప్పుల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి ఎస్‌కె. ఫిరోజ్ ఎంపీసీ-సెకండియర్ విద్యార్థి 848మార్కులు, ఒకేషనల్ విభాగం నుంచి ఎండీ. రెహానా-924మార్కులు సాధించి కళాశాల టాపర్స్‌గా నిలిచారు. మొదటి సంవత్సరం జనరల్ ఫలితాల్లో సీఈసీ ఫస్టియర్ విద్యార్థి కె. సాహుమహారాజ్ 411మార్కులు సాధించాడు. అదే విధంగా ఒకేషనల్ విభాగంలో ఎస్. జానకిరామ్471 మార్కులతో మొదటి ర్యాంకులో నిలిచారు.

నర్మెట: నర్మెట మోడల్ కళాశాల ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో జి.స్నేహిత 446/470, బైపీసీలో కె.శ్రీలేఖ 413/440, సీఈసీలో కె.నిఖిత415/500, సెకండ్ ఇయర్‌లో ఎంపీసీలో ఎం.రవి 876/100, బైపీసీలో జె. భానుప్రసాద్ 930/1000, సీఈసీలో బి. వీరన్న 799/1000 మార్కులు సాధించారు.

బచ్చన్నపేట: ఫస్ట్ ఇయర్‌లో ఆదర్శ పాఠశాల విద్యార్థులు లిఖిత (ఎంపీసీ)461, బి.రమ్య (బైపీసీ) 425, పావని (సీఈసీ) 477, సెకండ్ ఇయర్‌లో సంపత్ (ఎంపీసీ) 900, శిరీష(బైపీసీ) 933, అఫ్రిన్ (సీఈసీ) 794 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ కృష్ణవేణి తెలిపారు.

టీఎస్ఆర్ఎస్‌లో వందశాతం ఫలితాలు

కొడకండ్ల, ఏప్రిల్ 24 : ఇంటర్మీడియట్ ఫలితాల్లో కొడకండ్ల టీఎస్ఆర్ఎస్ బాలికల గురుకుల పాఠశాల వందశాతం ఫలితాలను సాధించింది. 73 మంది విద్యార్థులు మొదటి సంవత్సరం, 69 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరం పరీక్షలకు హాజరవగా అందరూ ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ తమ్మి దిలీప్ తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో బైపీసీ నుంచి డి.నవ్యశ్రీ 986 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. ఎంపీసీ నుంచి డి.నేహశ్రీ 982 మార్కులు సాధించింది. మొదటి సంవత్సరంలో ఎంపీసీ పి.వైష్ణవి, జి.శ్రావ్య, ఎండీ.అఫ్రీన్‌లు 465 మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారు. మోడల్ స్కూల్ నుంచి మొదటి సంవత్సరం 71 మంది హాజరవగా 54 మంది అనగా 76 శాతం ఉత్తీర్ణులైనారు. ద్వితీయ సంవత్సరం89 మంది హాజరవగా 86 మంది ఉత్తీర్ణులయ్యారు. మొదటి సంవత్సరంలో ఎంపీసీ నుండి సీహెచ్ కీర్తన 425 మార్కులు , ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ నుంచి నాగవల్లి నిఖిత 968 మార్కులు సాధించి కళాశాల టాపర్‌లుగా నిలిచారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం పరీక్షలు 70 మంది హాజరవగా 49 మంది (70 శాతం) ఉత్తీర్ణత, ద్వితీయ సంవత్సరం 73 మంది పరీక్షలు హాజరవగా 65 మంది (89.4 శాతం) ఉత్తీర్ణులయ్యారు. మొదటి సంవత్సరంలో ఎంపీసీ నుంచి జి.శివాని 452 మార్కులు, ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ నుంచి జంగిలి ప్రసన్నలక్ష్మి 925 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు. హెచ్‌ఈసీ నుంచి బి.కార్తీక్ 400 మార్కులు సాధించి జిల్లాలో ద్వితీయస్థానం సాధించాడు.

'ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి'

స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 24: వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలబడిన కడియం కావ్యను ఓడించి మాదిగలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జి చాడ ఏలియా పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం అంబేద్కర్ సెంటర్ వద్ద కరపత్రాలను విడుదల చేశారు. వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో కడియం శ్రీహరి అవకాశవాద రాజకీయాలను నిర్మూలిద్దాం.. అధికారం కోసం మాదిగ బిడ్డలను బలి తీసుకున్న స్వార్థ రాజకీయ నాయకుడు కడియం శ్రీహరి, ఆయన కూతురు కడియం కావ్యను, మన ఓటు ద్వారా బొంద పెడుదాం అని నినదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40ఏళ్లుగా కడియం శ్రీహరి మాదిగలను రాజకీయంగా ఎదగనివ్వకుండా అనిచివేస్తున్నాడని తెలిపారు. కడియం శ్రీహరి మోసపూరిత రాజకీయ విధానలతో మాదిగల అస్తిత్వం దెబ్బతిన్నదన్నారు. గత 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణకు అడ్డుపడుతున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎస్సీ వర్గీకరణకు అడ్డుపడిన కాంగ్రెస్‌ను బొందపెట్టి ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఉన్న బీజేపీకి మాదిగలందరు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు గాదె శ్రీధర్, గంగారపు శ్రీనివాస్, జేరిపోతుల సుధాకర్, తాళ్లపల్లి కుమార్, నలిమెల నాగరాజు, అరూరి శ్రీనివాస్, చిలుక రాజు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

చిలుపూర్, ఏప్రిల్ 24 : ఎదురుగా వస్తున్న బైక్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... ఫతేపూర్ గ్రామానికి చెందిన గుగులోత్ మేగ్యా, భూక్య చందర్, లావుడ్య రాజ్‌కుమార్‌లు ద్విచక్రవాహనంపై ఫతేపూర్ నుంచి కృష్ణాజీగూడెం వెళ్తున్నారు. ఈ క్రమంలో కృష్ణాజీగూడెం నుంచి ఫతేపూర్‌కు వస్తున్న ఆర్టీసీ బస్సు దుర్గమ్మగుడి సమీపంలో మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పై ముగ్గురికీ తీవ్ర గాయాలయ్యాయి. సమాచారమందుకున్న గ్రామస్థులు అక్కడికి చేరుకున్న బాధితులను చికిత్స నిమిత్తం 108 వాహనంలో ఎంజీఎంకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చిలుపూర్ ఎస్సై ముత్యం రాజేందర్ తెలిపారు.

ఘనంగా పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ

స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 24: మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో ముదిరాజ్‌ల కులదైవం అయిన పెద్దమ్మతల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. నూతనంగా నిర్మించిన ఆలయంలో వేదమంత్రాల మధ్య జై పెద్దమ్మతల్లి అంటూ భక్తులు చేసిన నినాదాలతో బుధవారం ఆలయంలో ప్రతిష్ఠించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి యంత్ర ప్రతిష్ఠాపన చేశారు. ఆలయ ఛైర్మన్ పిట్టల శ్రీనివాస్ దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు పెద్దమ్మతల్లిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో కమిటీ ఛైర్మన్ పిట్టల శ్రీనివాస్, బాధ్యులు లింగనబోయిన వెంకటేశ్వర్లు, అన్నెపు యాకయ్య, రాములు, అన్నెపు రమేష్, ఎల్, వీరస్వామి, పిట్టల నరేందర్, గొడుగు ఐలయ్య, మునిగెల రమేష్, అన్నెపు రాజు. పిట్టల మధు, గొడుగు రాజు, అన్నెపు రాజు, తదితరులు పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న కమిటీ బాధ్యులు

ఘనంగా గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

తరిగొప్పుల, ఏప్రిల్ 24: మండల కేంద్రంలో వేదపండితుల సమక్షంలో బొడ్రాయి, పెద్దమ్మ, దుర్గమాత, ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన ఆడపడుచులు భక్తి శ్రద్ధలతో దేవతమూర్తుల విగ్రహాలకు జలాభిషేకం చేశారు. అనంతరం అమ్మవార్లకు బోనాలు చేసి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ప్రజా ప్రతినిధులు, పలు రాజకీయ పార్టీ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

శస్త్రచికిత్స కోసం నాగపురి ఆర్థిక సహాయం

బచ్చన్నపేట, ఏప్రిల్ 24: కడుపులో కంతితో బాధపడుతున్న యువతి ఆపరేషన్ కోసం కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్‌గౌడ్ రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందించారు. మండల కేంద్రానికి చెందిన ఎండీ ఫాజిల్ కూతురు సమీరకు కడుపులో కంతి ఏర్పడటంతో ఆపరేషన్ కోసం వైద్యులు రూ. 3 లక్షలు అడగగా, నిరుపేద కుటుంబానికి చెందిన ఫాజిల్ దాతల సహకారం కోరాడు. విషయం తెలుసుకున్న కిరణ్‌కుమార్‌గౌడ్ రూ. 10 వేలు అందించటంతో పాటు, ప్రభుత్వ పరంగా ఆదుకుంటామన్నారు. అలాగే ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన దేవరకొండ మహేశ్‌ను పరామర్శించి రూ. 5 వేలు అందించారు. కార్యక్రమంలో నల్లగొని బాలకిషన్‌గౌడ్, అల్వాల ఎల్లయ్య, కోడూరు మహాత్మాచారి, చెరుకూరి శ్రీనివాస్, క్రాంతికుమార్, అల్వాల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పాలిసెట్ దరఖాస్తు గడువు పెంపు

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, ఏప్రిల్ 19: పాలిసెట్ 2024 ప్రవేశ పరీక్ష కోసం విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 22 చివరి తేదీ కాగా దానిని ప్రభుత్వం 28 వరకు పొడిగించిందని స్టేషన్ ఘన్‌పూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పోచయ్య బుధవారం తెలిపారు. ఎస్సీ, ఎస్టీలు రూ.250లు, ఇతరులు రూ.500లు పరీక్ష ఫీజు ఆన్‌లైన్‌లో చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పాలిసెట్ ప్రవేశ పరీక్ష మే 24న నిర్వహిస్తారు. స్టేషన్ ఘన్‌పూర్ పాలిటెక్నిక్ కళాశాల ఎన్‌బీఏ గుర్తింపు లభించిందన్నారు. ఎలక్ట్రికల్, సివిల్ ఇంజనీరింగ్ రెండు కోర్సులు కళాశాలలో అందుబాటులో ఉన్నాయని, ఒక్కో దానిలో 60 సీట్లు ఉన్నాయని తెలిపారు. కళాశాలలో ఉచితంగా పాలిసెట్ కోచింగ్ అందిస్తున్నామని, దీన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 9010222168 సెల్ నంబర్‌లో సంప్రదించాలన్నారు.